Air conditions
up to 50 % discount
Daikin lloyd voltas bluestar lg
Samsung carrier kelvinater etc.
COOLERS AVAILABLE
ADITH ELECTRONICS
9000737332, 9246150400
E-MAIL: adithvrc@yahoo.co.in

# ప్రజాప్రశ్న

తెలుగు దినపత్రిక

సంపుటి: 3 సంచిక: 156, పేజీలు - 08

సోమవారం, ఆగష్టు 28, 2023 వెల: 5 రూ/.

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

MAHESH KUMAR KOVURY CELL:9885824338
STOOP
TAILORS&TEXTILES
SUITING,SHIRTING&READYMADES
MENS'S WEAR&KID'S WEAR
18-3-4,
BESIDE OLD POLICE STATION,,
CHATRINAKA

## తెలంగాణలో బీజేపీ నుండే

# నెక్ట్స్ సీఎం

### - ఖమ్మంలో రైతు గోస- బీజేపీ భరోసా సభ



- కేసీఆర్ సర్కారుపై విరుచుకుపడిన అమిత్ షా
- కేసీఆర్‌తో కలిసే ప్రసక్తే లేదు
- వాళ్లున్న వేదికను కూడా పంచుకోబోం
- తెలంగాణలో బీజేపీ గెలుస్తుందని ధీమా
- భద్రాచలంలో బీజేపీ సీఎం పట్టు వస్త్రాలు సమర్పిస్తారు

**ఖమ్మం (ప్రశ్న న్యూస్)** తెలంగాణ సాధన కోసం యువత ప్రాణ త్యాగాలు చేశారని, కానీ రజాకార్లతో కలిసి కేసీఆర్ కూర్చున్నారని అమిత్ షా ఆరోపించారు. కేసీఆర్ రజాకార్ ప్రభుత్వానికి నూకలు చెల్లాయన్నారు. కేసీఆర్ 9 ఏళ్లుగా రజాకర్లతో కలిసి పాలన కొనసాగిస్తున్నారని, ఆయనను సాగనంపాలంటే ప్రజలు బీజేపీకి మద్దతివ్వాలన్నారు. ఖమ్మంలో రైతు గోస బీజేపీ భరోసా సభకు ముఖ్య అతిథిగా హాజరైన అమిత్ షా మాట్లాడుతూ.. ఒవైసీ మద్దతు కోసం రాష్ట్ర ప్రజలను కేసీఆర్ మోసం చేశారని, వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ ప్రభుత్వం కుప్పకూలగా, కమలం వికసిస్తుందని

6లో ▶

## రాహుల్ గాంధీయే

# ప్రధాని అభ్యర్థి

### - తేల్చి చెప్పిన అశోక్ గహ్లోట్



న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) కాంగ్రెస్ తరపున ప్రధాని అభ్యర్థిగా రాహుల్ గాంధీ నిలబడతారన్న ఊహాగానాలు ఎప్పటి నుంచో వినిపిస్తున్నాయి. అయితే చాలా సందర్భాల్లో పలువురు నేతలు దీన్ని కొట్టిపారేశారు. రాహుల్‌ని ప్రధాని అభ్యర్థిగా ప్రచారం చేసుకోడం లేదని తేల్చి చెప్పారు. కానీ రాజస్థాన్ ముఖ్యమంత్రి అశోక్ గహ్లోట్ మాత్రం కీలక వ్యాఖ్యలు చేశారు. ఇండియా కూటమి గురించి ప్రస్తావిస్తూ 2024 లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ తరపున ప్రధాని అభ్యర్థిగా రాహుల్ గాంధీ రేసులో ఉంటారని తేల్చి చెప్పారు. ఎన్నో చర్చల తరవాత ఈ నిర్ణయం తీసుకున్నట్టు వెల్లడించారు. ప్రస్తుత రాజకీయ పరిస్థితుల ఆధారంగానే విపక్షాలన్నీ కలిసి కూటమి కట్టాల్సి వచ్చిందని, ఇది ప్రజలు కోరుకున్నదే అని అన్నారు గహ్లోట్. ఇదే సమయంలో ప్రధాని నరేంద్ర మోదీ వైఖరినీ ఖండించారు. 2014లో అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఆయన చాలా గర్వంగా కనిపిస్తున్నారని, కేవలం 31%ఓట్లతోనే బీజేపీ అధికారంలోకి వచ్చిందని అన్నారు. మిగతా 69% మంది మోదీ సర్కార్‌కి వ్యతిరేకంగానే ఉన్నారని చెప్పారు. బెంగళూరులో గత నెల విపక్షాలు భేటీ అవడం

6లో ▶

## పండగ సీజన్ వచ్చేసింది

- చంద్రయాన్ 3 సక్సెస్ గురించి మరోసారి మాట్లాడిన ప్రధాని
- దేశంలో పండగ సీజన్ ప్రారంభమైందని వెల్లడి
- ఢిల్లీలో జరిగిన బీ 20 సదస్సులో భాగంగా ప్రశంసలు



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** చంద్రుడిపై పరిశోధనలు జరపడానికి భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రో చంద్రయాన్ 3 ని ప్రయోగాన్ని చేపట్టింది. ఇందులో భాగంగా చంద్రయాన్ 3 ప్రయోగంలోని విక్రమ్ ల్యాండర్ జాబిల్లి దక్షిణ ధ్రువంపై సాఫ్ట్ ల్యాండింగ్ అయింది. ఈ క్రమంలోనే ఇప్పటివరకు ఏ దేశానికీ సాధ్యం కాని విజయాన్ని

6లో ▶

# ఏ మూల చూసినా టీడీపీ

### - ప్రజల్లోకి వెళ్లేందుకు చంద్రబాబు పక్కా వ్యూహం

**అమరావతి (ప్రశ్న న్యూస్)** అధికారంలో ఉంటే అధికార బాధ్యతలతో తీరిక లేకుండా ఉంటారు టీడీపీ చీఫ్ చంద్రబాబు. పార్టీని పట్టించుకోరు. అదే అధికారం లేకపోతే పూర్తి సమయం పార్టీ కోసం కేటాయిస్తారు. ఆయన రాజకీయ వ్యూహాల గురించి ఎవరికీ డౌట్స్ ఉండవు. ఘోర పరాజయం ఎదురైనా ఏ మాత్రం ఆత్మవిశ్వాసం తగ్గించుకోలేదు. మొదటగా నడక ప్రారంభించారు. తర్వాత జాగింగ్ చేశారు. ఇప్పుడు పరుగు అందుకుంటున్నారు. ఎన్నికలకు ఆరేడు నెలల ముందే ఏపీలో ఎటు వైపు చూసినా తెలుగుదేశం పార్టీ జెండాలు కనిపించేలా ప్లాన్ చేసుకున్నారు. మినీ మేనిపెస్టోను ప్రకటించి పార్టీ నేతలందర్నీ ఇంటింటికి పంపుతున్నారు. అయితే ఇది ఆరంభమేనని ముందు ముందు అసలు ప్రచార భేరీ ఉందని చెబుతున్నారు. వచ్చే ఎనిమిది నెలల పాటు టీడీపీ క్యాడర్ అంతా ఓటర్లను అంటిపెట్టుకుని ఉండేలా కార్యక్రమాలను ఖరారు చేస్తున్నారు. ఇందు కోసం గృహసారధులనే వ్యవస్థనూ ఏర్పాటు చేసుకుంటున్నారు.

#### ఒకదాని తర్వాత ఒకటి వరస టీడీపీ కార్యక్రమాలు

తెలుగుదేశం పార్టీ ప్రజల్లోకి మరింత విస్తృతంగా వెళ్లేందుకు సరికొత్త కార్యక్రమాలు రూపొందిస్తోంది. సెప్టెంబర్ 1 నుంచి బాబు



ష్యూరిటీ– భవిష్యత్తుకు గ్యారెంటీ పేరుతో టీడీపీ కొత్త కార్యక్రమంతో ప్రజల్లోకి వెళ్లనుంది. 45 రోజులపాటు ఈ కార్యక్రమం నిరంతరాయంగా కొనసాగనుంది. ప్రతి ఒక్క ఇన్‌ఛార్జ్ ప్రతి ఇంటిని టచ్ చేసేలా కొత్త కార్యక్రమం రూపకల్పన జరిగింది. సెప్టెంబర్ 1 నుంచి వారానికి ఐదు రోజులపాటు ఇందులో పార్టీ అధినేత చంద్రబాబు పాల్గొననున్నారు. ఇప్పటికే బాదుడే బాదుడు - ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాలు పూర్తి

6లో ▶

## కమ్యూనిస్టులతో

# కాంగ్రెస్ దోస్తానా.?

- కేసీఆర్ నయవంచనుకు గురై మోసపోయిన కమ్యూనిస్టులు
- సొంతగానా లేక కాంగ్రెస్ పోత్తుతో నడవాలనే దానిపై కమ్యూనిస్టుల మల్లగుల్లాలు
- కాంగ్రెస్ మాకు శతృవు కాదు. వారు ముందుకు వస్తే చర్చలకు మేము రెడీ
- మిత్ర ద్రోహనికి పాల్పడిన కేసీఆర్ ఏకపక్షంగా 115 స్థానాలకు అభ్యర్థులను ప్రకటించడం దుర్మార్గం
- వామపక్ష పార్టీల నాయకులకు థాక్రే ఫోన్
- కాంగ్రెస్ - కామ్రెడ్ల మధ్య స్నేహం చిగురిస్తుందా.



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** బీఆర్ఎస్, కమ్యూనిస్టుల మధ్య దోస్తానా చెడి రాబోయే ఎన్నికల్లో పొత్తుల విషయంలో కటీఫ్ చెప్పుకొని ఒకరిపై మరోకరు కత్తులు దూసుకుంటున్నారు. మునుగోడు ఉపఎన్నిక తర్వాత రాష్ట్రంలో రాబోయే ఎన్నికల్లో అధికార పార్టీ బీఆర్ఎస్‌తో కలిసి ఎన్నికలకు వెళ్తామని, తాము ఆశించిన అన్ని స్థానాలను కేసీఆర్ పొత్తులో భాగంగా తమకు కేటాయిస్తారని వామపక్షాల ఆశలు ఆవిరైయ్యాయి. అయితే ఇటీవల కేసీఆర్ బీఆర్ఎస్ అభ్యర్థుల జాబితాను విడుదల చేసిన విషయంలో కనీసం వామపక్ష పార్టీల నాయకులను సంప్రదించ కుండానే అభ్యర్థుల జాబితాను ప్రకటించడంపై కామ్రెడ్లు సెగలు కక్కుతున్నారు. పొత్తుల విషయంలో కేసీఅర్ నయవంచనతో మోసం చేసిన నేపద్యంలో ఉభయ కమ్యూనిస్టు పార్టీలు సీపీఐ, సీపీఎం కలిసి

6లో ▶

## వలసవాదుల

# ఆశలు నెరవేరేనా.?

- పార్టీ మారినను టికెట్ దక్కేనా
- అసంతృప్తులతో ఆగమవుతున్న గులాబీపార్టీ
- పోటీ చేయాలనుకునే ఆశావాహుల టికెట్ల దరఖాస్తుల గడువు ముగిసిన హస్తం పార్టీ
- రహస్య ఏజండ రాజకీయాలతో బీజేపీ



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** రాష్ట్ర రాజకీయాల్లో ఇప్పుడు రాజకీయ వలసలు తీవ్రతరం అయ్యాయి. ఒక పార్టీ నుంచి మరొక పార్టీలోకి వెళు ...న్న నేతల సంఖ్య ఎక్కువగా ఉంది. అదీ కాకుండా ప్రధాన పార్టీలన్నీ ఈ వలసల పైనే ఎక్కువగా ఫోకస్ పెట్టడంతో, తెలంగాణ రాజకీయాలు ఆసక్తికరంగా మారాయి. ఇప్పటికే అధికార పార్టీ బీఆర్ఎస్ తమ పార్టీ నుంచి పోటీ చేయబోయే అభ్యర్థుల మొదటి జాబితా విడుదల చేయగా, మరో వారం రోజుల్లో కాంగ్రెస్ కూడా అభ్యర్థుల జాబితాను

6లో ▶

## సీఎం కాదు, సింగిల్ డిజిట్

# తెచ్చుకోండి చూద్దాం

### - అమిత్ షాకు హరీష్ రావు కౌంటర్

- అమిత్ షా వ్యాఖ్యలపై స్పందించిన హరీశ్ రావు
- కుటుంబ పాలన వ్యాఖ్యలకు హరీశ్ కౌంటర్
- జై షాకు బీసీసీఐలో పదవిపై కీలక కామెంట్లు



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** ఖమ్మంలో బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహించిన "రైతు గోస బీజేపీ భరోసా" బహిరంగ సభలో పాల్గొన్న కేంద్ర మంత్రి అమిత్ షా కేసీఆర్ సర్కారుపై కీలక వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే. అయితే అమిత్ షా చేసిన వాఖ్యలపై మంత్రి హరీశ్ రావు ఘాటుగా స్పందించారు. తమకు నూకలు చెల్లడం కాదని తెలంగాణ ప్రజలు నూకలు తినాలని కేంద్ర మంత్రి పియూష్ గోయల్ వెక్కిరించినప్పుడే బీజేపీకి తెలంగాణలో నూకలు చెల్లిపోయాయని విమర్శించారు. బ్యాట్ కూడా సరిగా పట్టడం చేతకాని మీ అబ్బాయికి ఏకంగా బీసీసీఐలో కీలక పదవి ఎలా వరించిందో అందరికీ తెలుసని అలాంటిది అమిత్ షా కుటుంబ పాలన గురించి మాట్లాడడం దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉందంటూ ఎద్దేవా చేశారు. పెద్ద ఎత్తున రైతులు ఉద్యమిస్తే కార్పొరేట్ కొమ్ముకాసే చట్టాలను ఉపసంహరించుకుని తోకముడిచిన మీరా రైతు బాంధవుడైన కేసీఆర్‌ను విమర్శించేది అంటూ హరీశ్ రావు ప్రశ్నించారు. 2జీ 3జీ 4జీ కాదు.. కేంద్రంలో దశాబ్ద కాలంగా నాజీలను మించిన నియంతృత్వ పాలన తమదే అంటూ కామెంట్ చేశారు. రాబోయే ఎన్నికల్లో బీజేపీ వాళ్లంతా మాజీలేనంటూ సెటైర్ వేశారు. సీఎం పదవి కాదు ముందు తెలంగాణలో సింగిల్ డిజిట్ తెచ్చుకునేందుకు ప్రయత్నించాలంటూ హరీశ్ రావు సవాల్ విసిరారు.

తెలంగాణ అభివృద్ధి విషయంలో రాజీలేని యోధుడు కేసీఆర్ అంటూ హరీశ్ కొనియాడారు. అబద్ధపు విమర్శలు, అవుట్ డేటెడ్ ఆరోపణలు, రాసిచ్చిన స్క్రిప్ట్‌తో హోం మంత్రి ప్రసంగం ఓ స్కిట్‌ను తలపించిందని హరీశ్ రావు విమర్శించారు.

6లో ▶

## బెయిల్‌పై ఏ నిందితుడు

# ఇన్నేళ్లు బయటలేడు

### - సీఎం జగన్ పై సీపీఐ నారాయణ తీవ్ర వ్యాఖ్యలు

- ఏపీలో మోదీ, జగన్ డబుల్ ఇంజిన్ పాలన సాగుతోందన్న నారాయణ
- ఎన్నో కేసుల్లో నిందితుడైన జగన్.. ఏళ్లుగా బెయిల్‌పై బయట ఉన్నారని వ్యాఖ్య
- స్వాతంత్ర్యం తర్వాత ఏ నిందితుడూ ఇన్నేళ్లు బెయిల్‌పై బయట ఉండలేదని విమర్శ
- కేసులకు భయపడి మోదీకి జగన్ లొంగిపోయారని ఆరోపణ



**గుంటూరు (ప్రశ్న న్యూస్)** తెలుగు రాష్ట్రాల్లో బీజేపీ డబుల్ ఇంజిన్ ప్రభుత్వమే కొనసాగుతోందని సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ విమర్శించారు. సీపీఐ బస్సు యాత్ర ఆదివారం గుంటూరుకు చేరుకుంది. ఈ సందర్భంగా స్థానిక వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో సభ నిర్వహించారు. సీపీఐ నారాయణ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో వైసీపీ, తెలంగాణలో బీఆర్ఎస్ ముసుగులో బీజేపీ డబుల్

6లో ▶

# చందమామపై వేడిని కొలిచిన ప్రజ్ఞాన్ రోవర్



**బెంగుళూరు (ప్రశ్న న్యూస్)** భారత్ ప్రయోగించిన చంద్రయాన్-3 విజయవంతంగా జాబిల్లిపై దిగిన సంగతి తెలిసిందే. ఈ మిషన్ లో అత్యంత కీలకమైన పరికరం ప్రజ్ఞాన్ రోవర్. విక్రమ్ ల్యాండర్ నుంచి చంద్రుడి ఉపరితలంపైకి దిగిన ప్రజ్ఞాన్ రోవర్ అప్పుడే పని ప్రారంభించింది. చంద్రుడి వాతావరణంలో ఉండే వేడిని కొలిచింది. చంద్రుడి ఉపరితలంపై ఉష్ణోగ్రత 50 డిగ్రీలు ఉన్నట్టు గుర్తించింది. అంతేకాదు, చంద్రుడి ఉపరితలంపై పది సెంటీమీటర్ల లోతులోనూ ఉష్ణోగ్రత ఎంత ఉందో తెలుసుకునే సామర్థ్యం ప్రజ్ఞాన్ రోవర్ కు ఉంది. ఇది 8 సెంటీమీటర్ల లోతులో మైనస్ 10 డిగ్రీల ఉష్ణోగ్రత ఉన్నట్టు గుర్తించింది. ఈ మేరకు సేకరించిన

6లో ▶

# చరిత్ర సృష్టించిన కాంగ్రెస్ ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్

**మెదక్ లో కాంగ్రెస్ నేతల సంబరాలు**

**అంబేద్కర్, మల్లిఖార్జున ఖర్గే ఫోటోలకు పాలాభిషకం**

**కాంగ్రెస్ ఘనతను చాటిచెప్పిన పీసీసీ నేతలు**

**మ్యాడం బాలకృష్ణ చౌదరి సుప్రభాత రావు**



మెదక్ ప్రతినిధి( ప్రశ్న న్యూస్ )అఖిల భారతీయ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే ప్రకటించిన ఎస్సీ ఎస్టీ డిక్లరేషన్ చరిత్ర సృష్టించిందని ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సభ్యులు చౌదరి సుప్రభాత రావు, మ్యాడం బాలకృష్ణ కొనియాడారు. ఆదివారం నాడు జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ ఎస్టీ సెల్ అధ్యక్షులు జంగర్ల గోవర్ధన్, మూడవత్ అశోక్ నాయక్ ఆధ్వర్యంలో ఎస్సీ ఎస్టీ డిక్లరేషన్ స్వాగతిస్తూ అంబేద్కర్, మల్లికార్జున ఖర్గే చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా అతిథులుగా హాజరైన పీసీసీ సభ్యులు చౌదరి సుప్రభాతారావు, మ్యాడం బాలకృష్ణ ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ పై మాట్లాడారు. దేశంలోని అణగారిన వర్గాలకు హక్కులతో పాటు సంక్షేమ పథకాలను అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీకి మాత్రమే దక్కుతుందని వ్యాఖ్యానించారు. దళితులు గిరిజనులకు కాంగ్రెస్ ప్రభుత్వం భూములు ఇస్తే కల్వకుంట్ల చంద్రశేఖర రావు కుటుంబం వాటిని లాక్కునే కార్యక్రమాన్ని మొదలు పెట్టిందని దుయ్యబట్టారు. సంక్షేమ పథకాల ఆలోచన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కి కలిగితే దానిని అమలు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకి మాత్రమేనని వారు ప్రకటించారు. కాంగ్రెస్ ద్వారానే ఎస్సీ ఎస్టీల సర్వతోముఖాభివృద్ధి జరుగుతుందన్నారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రమేష్ రెడ్డి హఫీజ్ మొల్సాబ్ మాట్లాడుతూ కాంగ్రెస్ రైతు, యువజన, ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్లు చారిత్రాత్మకమైనవని అన్నారు. ప్రతి అంశంపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఇక ఊరురా ప్రచారం చేపడతామని వారు ప్రకటించారు. ప్రతి కాంగ్రెస్ కార్యకర్త డిక్లరేషన్లను గ్రామ గ్రామానికి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పథకాలను గ్రామ గ్రామానికి తీసుకెళ్లే బాధ్యత ఎస్సీ, ఎస్టీ సెల్ జిల్లా బాధ్యులుగా తాము తీసుకుంటామని జంగర్ల గోవర్ధన్ మూడవత్ అశోక్ ప్రకటించారు.ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ సత్యనారాయణ గౌడ్, ఎంపీటీసీ గొండ స్వామి, రామాయంపేట మాజీ పట్టణ అధ్యక్షులు డాకి స్వామి, నాగిరెడ్డి, జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ షేక్ సల్మాన్, చిన్న శంకరంపేట్ ఎస్సీ సెల్ అధ్యక్షులు కడియాల మల్లేశం, చిన్న శంకరంపేట్ మండల్ ఎస్టీ సెల్ అధ్యక్షులు రవిచంద్ నాయక్, రామాయంపేట ఎస్టీ సెల్ అధ్యక్షులు చందర్ నాయక్, మెదక్ మండల్ ఎస్టీ సెల్ అధ్యక్షులు రమేష్, పట్టణ సోషల్ మీడియా కోఆర్డినేటర్ నవీన్ చౌదరి, రామాయంపేట పట్టణ సోషల్ మీడియా కోఆర్డినేటర్ డాకి నాగేందర్, గుండు శ్రీనివాస్, కొండా సంజీవ్, శాంతి కుమార్, పెంట్య నాయక్, ఎం సంజీవ్, మల్లేష్, శేఖర్, మోహన్, రాంచంద్రం, పవన్ కళ్యాణ్, విశాల్, నితిన్ రాజు, నాని తదితరులు పాల్గొన్నారు.

# బచారం సీతానగరం గ్రామాల ముదిరాజ్ యువజన కమిటీలు ఏకగ్రీవంగా ఎన్నిక

**మండల యువజన సంఘం అధ్యక్షులు పుట్టి కిరణ్ ముదిరాజ్**



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్) పాపన్నపేట ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో మండల యువజన కమిటీ సంఘం అధ్యక్షులు పుట్టి కిరణ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో యువజన కమిటీలు ఏర్పాటు చేయడం జరిగింది. మొదటి రోజు బాచారం మరియు సీతానగరం గ్రామాల్లో ఏకగ్రీవంగా యువజన కమిటీలు ఎన్నుకోవడం జరిగింది వారికి నియామక పత్రాలు మండల యువజన కమిటీ ఆధ్వర్యంలో నియామక పత్రాలు అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పాపన్నపేట మండల అధ్యక్షుడు కృష్ణన్న మాజీ ఎంపీపీ బాచారం దుర్గన్న బాచారం సర్పంచ్ వెంకట రాములు అబ్లాపూర్ గ్రామ కమిటీ అధ్యక్షులు సిద్దిరాములు గాజుల గూడెం గ్రామ కమిటీ అధ్యక్షుడు మల్లేశం ఆచారం ఎంపీటీసీ గణేష్ మరియు యువజన సంఘం కమిటీ సభ్యులు వివిధ గ్రామాల సంఘం అధ్యక్షులు యువ నాయకులు పెద్దలు ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేసిన నా ముదిరాజ్ సోదరులకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా తెలిపారు ఈ కార్యక్రమం లో పాల్గొన్న మండల ముదిరాజ్ నాయకులను శాలువాతో సన్మానించారు ఈ కార్యక్రమనికి వచ్చినందుకు అందరికి కృతజ్ఞతలు. తెలిపారు ఈ కార్యక్రమం లో వీరుడి మల్లేష్ ముదిరాజ్ ఎల్లాపూర్. మండల యువత ఉపాధ్యక్షులు ముదిరాజ్ యువ నాయకులు పాల్గొన్నారు.

# శేరిలింగంపల్లి లో అంగరంగ వైభవంగా బోనాల పండుగ ఉత్సవాలు

**- ముఖ్య అతిథులుగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించిన కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్.**

**- భక్తిశ్రద్ధలతో అమ్మవారికి బోనాలు సమర్పించిన భక్తులు.**

**- పోతురాజుల విన్యాసాలు శివసత్తుల పూనకాలతో బోనాల ఊరేగింపు.**



శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) శేరిలింగంపల్లి డివిజన్ లోగల బాపునగర్, గోపినగర్ కాలనీ పోచమ్మ దేవాలయం నందు జై హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో బోనాల పండుగ ఘనంగా నిర్వహించారు. పోతురాజుల విన్యాసాలు, కళాకారుల నృత్యాలు, శివసత్తుల పూనకాలతో మహిళలు బోనాల ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అనంతరం చందానగర్ సీఐ పాలవెల్లి తో కలిసి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో బాపునగర్ కాలనీ ప్రెసిడెంట్ రాజ్ కుమార్, హనుమాన్ యూత్ మెంబర్స్ మహేష్ చారీ, ప్రభాకర్, శంకర్ రాజు, మల్లేష్, రంగస్వామి, రమేష్, ప్రవీణ్ కుమార్, నవీన్ కుమార్, జీవన్ కుమార్, బ్రహ్మచారీ, విజయ్ కుమార్, కుమార్, మహేష్, రవీందర్ గణపురం, పురం విష్ణు వర్ధన్ రెడ్డి, గోపాల్ యాదవ్, దివాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఊరూరా ఓటర్ల నమోదు ప్రత్యేక కేంద్రాలు.

**వచ్చేనెల 2&3 తారీఖుల్లో ప్రత్యేక ఓటర్ నమోదు కేంద్రాలు ఏర్పాటు**

**ప్రత్యేక ఓటర్ నమోదు కేంద్రాలు పరిశీలించిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా.**



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్ )ఒక కుటుంబంలోని ఓట్లన్నీ ఒకే పోలింగ్ కేంద్రంలోఉండాలి.ఆదివారం రెండవ రోజు ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమంలో భాగంగా కొల్చారం మండలం పోత%శీ% శెట్టిపల్లి పోలింగ్ స్టేషన్ నెంబర్3%డ%4, నర్సాపూర్ నియోజకవర్గ పరిధిలోని కౌడిపల్లి మండలం తునికి పోలింగ్స్టేషన్నెంబర్156,157,277,278,283,284,285,286,287, పోలింగ్ స్టేషన్లను జిల్లా కలెక్టర్ రాజర్షి షా పరిశీలించారు. తప్పులు లేని ఓటర్ల జాబితా సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 21న విడుదల చేసిన ఓటరు ముసాయిదా జాబితాతో ప్రతి గ్రామంలో పోలింగ్ స్టేషన్ వద్ద బిఎల్వోలు సిద్ధంగా ఉంటారని అన్నారు. ఓటర్ లిస్టులో తమ పేర్లను చెక్ చేసుకోవాలని తమ పేర్లు లేకపోతే కొత్త ఓటర్లు నమోదు కోసం బిఎల్ఓ కి అక్కడే ఫామ్ సిక్స్ ఫారం నింపి దరఖాస్తు అందజేయాలని అన్నారు . మార్పులు చేర్పులు ఉంటే ఫామ్ 8 తీసుకుని దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. మరణించిన వారి పేర్లను తొలగించడానిక, ఫామ్ 7 ఉపయోగించాలని అన్నారు.ఓటర్ గుర్తింపు కార్డు పోస్టల్ డిపార్ట్మెంట్ ద్వారా హెూమ్ డెలివరీ అవుతుందనితెలిపారు.ఏఈఆర్వోలు, బిఎల్ఓసూపర్వైజర్లు, అందుబాటులో ఉంటారని అన్నారు. రానున్న ఎన్నికల నేపథ్యంలో యువత లో చైతన్యం నింపేందుకు భారత ఎన్నికల సంఘం అనేక ప్రత్యేకకార్యక్రమాలు చేపడుతుందని అన్నారు.ఇ సి ఐ, ఆన్లైన్లోనే దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించిందని,వాటర్ హెల్ప్ లైన్ మొబైల్ యాప్ లో లేదా %ుూజు-ూ. జుజ×. +ూఎ. ×చీ% వెబ్ సైట్ లో కొత్త ఓటరు నమోదు కోసం దరఖాస్తు చేసుకోవచ్చని అన్నారు.18 సంవత్సరాలు నిండిన ప్రతి పౌరునికి ఓటేసే హక్కు భారతప్రభుత్వంకల్పించిందని,అక్టోబర్ 1 2023 నాటికి 18 సంవత్సరాలు నిండిన ప్రతి పౌరుడుఓటరుగానమోదుచేసుకోవాలనిఅన్నారు.భారత ప్రభుత్వం ఎన్నికల సంఘం ఈ ప్రత్యేక శిబిరాలను ఏర్పాటు చేయడం జరిగిదని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏ ఈ ఆర్ వో లు, బిఎల్ఓ లు, సూపర్వైజర్లు ఎన్నికల సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నాకు న్యాయం కావాలి : ధారవత్ లింబ్యా

**పోడు చేసుకుంటే బలవంతంగా వేరే వాళ్లు చేసుకున్నారు**





భద్రాద్రి బ్యూరో (ప్రశ్న న్యూస్) నా భూమి కోసం నా జీవితమంతా ఎదురుచూస్తూనే ఉండాలేమోనని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండలం బోడు పంచాయతీలోని లక్య తండా కు చెందిన ధారావత్ లింబ్యా తన ఆవేదన వ్యక్తం చేశారు. తన రక్తాన్ని చెమటగా మార్చి కష్టపడి పోడు చేసుకున్న భూమిని ప్రస్తుత టేకులపల్లి ఎంపిపి భర్త తనకున్న పలుకుబడిని ఉపయోగించి తన హస్తగతం చేసుకున్నాడని లింబ్యా తన గోడును వెళ్లబుచ్చాడు. అన్ని తెలిసిన పాలకుల ఉదాసీనత, కొందరు అధికారుల నిర్లక్ష్యం వల్ల తాను పోడు చేసిన భూమిని వేరే వాళ్ళు హస్తగతం చేసుకున్నారని, ప్రస్తుత జిల్లా కలెక్టర్ తన సమస్యను పరిష్కరిస్తారన్న నమ్మకంతో ఆమెకు ఫిర్యాదు చేశానని ఆలస్యం అయినా కూడ న్యాయం గెలుస్తుందన్న నమ్మకం వెలిబుచ్చారు.

# మల్లన్న సేవలో ఏ.పీ న్యాయమూర్తి ఏ. వి. రవీంద్ర బాబు



శ్రీశైలం ( ప్రశ్న న్యూస్):శ్రీశైల మల్లికార్జున స్వామి భ్రమరాంబ అమ్మవార్ల దర్శనార్థం ఆంధ్రప్రదేశ్ న్యాయమూర్తి కి శ్రీశైల దేవస్థానం ఈ.వో లవన్న ఏఈ.ఓ మోహన్ ఘన స్వాగతం పలకడం జరిగింది. అనంతరం స్వామి అమ్మ వార్లను ఆలయ రాజగోపురం ద్వారా ప్రత్యేక దర్శనం ద్వారా న్యాయమూర్తి కుటుంబ సభ్యులు దర్శించుకోవడం జరిగింది. ప్రత్యేక దర్శనం అనంతరం ఆలయ సాంప్రదాయం ప్రకారం శేష వస్త్రాలు,లడ్డు ప్రసాదాలు, వేద పండితుల ఆశీర్వాదాలు అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన వెంట కార్య నిర్వహణ అధికారి వేద పండితులు పలువురు అధికారులు పాల్గొన్నారు.

# శ్రీశైల దేవస్థానం లో పల్లకి ఉత్సవం



శ్రీశైలం (ప్రశ్న న్యూస్)శ్రీశైల దేవస్థానం లోకకల్యాణం కోసం ఆదివారం రాత్రి శ్రీ స్వామిఅమ్మవార్లకు పల్లకీ ఉత్సవాన్ని నిర్వహించనున్నది. ఈ పల్లకీ ఉత్సవం ప్రతి ఆదివారం, పౌర్ణమి, మూలా నక్షత్రం రోజులలో దేవస్థాన సేవగా (సర్కారి సేవగా) జరిపించబడుతోంది. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా లోకకల్యాణాన్ని కాంక్షిస్తూ అర్చకస్వాములు సేవా సంకల్పాన్ని పఠిస్తారు. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని మహాగణపతిపూజ జరిపించబడుతుంది.అనంతరం శ్రీ స్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులను పల్లకీలో వేంచేబు చేయించి శాస్త్రోక్తంగా షోడశోపచారపూజలు జరిపించినారు.

# ప్రజా సేవకుని ఆరోగ్య పరిస్థితి తెలుసుకున్న ఎమ్మెల్యే వీరయ్య



భద్రాచలం (ప్రశ్న న్యూస్ ) భద్రాద్రికొత్తగూడెం జిల్లా భద్రాచలం నియోజకవర్గ ప్రజా సేవకుడు గోండ్వాన రాష్ట్ర కన్వీనర్ సొంది వీరయ్య ఆరోగ్య పరిస్థితి పై హైదరాబాద్ నిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న సొంది వీరయ్య ఆరోగ్యం బాగుండాలి అని చొరవ తో నేరుగా తెలుసుకున్న భద్రాచలం నియోజకవర్గ ఎమ్మెల్యే పొదేం వీరయ్య మానవత్వం ఉన్న నాయకుడు పొదేం వీరయ్య అలుపు ఎరుగని నాయకత్వం వహించిన సొందివీరయ్యకు రక్షణ కౌచంగా నిలిచిన పొదేం వీరయ్య కి గోండ్వాన కార్యకర్తలు ఎప్పటి కి తోడుగా ఉంటారని రాష్ట్ర గోండ్వాన సంక్షేమ పరిషత్ అధ్యక్షులు పాయం సత్యనారాయణ ఈ సందర్భంగా తెలిపారు.

# కబ్జాదారులను నుండి మా ప్లాట్లను కాపాడండి

**ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలకు భౌరంపేట్ సతీష్ లేఅవుట్ బాధితుల వినతి**



కుత్బుల్లాపూర్(ప్రశ్న న్యూస్) కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, దుండిగల్ మున్సిపాలిటీ పరిధి భౌరంపేట్ లోని సతీష్ లేఅవుట్, జీపీఆర్ వెంచర్లోని ప్లాట్ల కొనుగోలు దారులను చింతల యాదగిరి అనే వ్యక్తి ఎస్సీ, ఎస్టీ, అట్రాసిటీ కేసులు పెడుతానంటూ బెదిరింపులకు పాల్పడి వారిని ప్లాట్స్ లో ఇళ్ళు కట్టుకోనివ్వకుండా అక్రమాలకు పాల్పడుతున్నారని బాధితులు ఆరోపించారు. ఈ విషయంను భాదితులు ఆదివారం స్థానిక కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. కౌన్సిలర్ శ్రీనివాస్రెడ్డి వెంటనే ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ వద్దకు బాధితులను తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. అందుకు స్పందించిన ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు పోలీస్, రెవిన్యూ శాఖల అధికారులతో, మున్సిపల్ కమిషనర్తో మాట్లాడి చింతల యాదగిరి అక్రమాల మీద విచారణ జరిపించి, తగు చర్యలు తీసుకుని సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జీపీఆర్ వెంచర్ ప్లాట్స్ ఓనర్స్ తదితరులు పాల్గొన్నారు.

# బీద కుటుంబాల పోరాటం

**ప్రభుత్వ భూమిలో రెండు వందల కుటుంబాలు**

**ఇండ్లు స్థలాల కోసం కటిక బీదలు పోరాటం**

**తెలంగాణ ప్రభుత్వం 58 జీ.వో ప్రకారం వెంటనే**

**ఇండ్ల స్థలాలకు పట్టాలు ఇవ్వాలి**

**సీపీఎం జిల్లా కార్యదర్శి తిరుపతి నాయక్ డిమాండ్**

**తెలంగాణ ప్రభుత్వం బీదలను చిన్నచూపు చూస్తుంది**





జగిత్యాల్ (ప్రశ్న న్యూస్) జగిత్యాల అర్బన్ మండల్ మోతె శివారులోని నల్లగుట్ట ప్రాంతంలోని 107/1 సర్వే నెంబర్ లో 124.28 ప్రభుత్వ భూమి కలదని ఎస్సి ఎస్టీ బీసీ వర్గాలకు చెందిన కటిక బీదలైన 200 వందల కుటుంబాలు ఇండ్ల స్థలాల కోసం చెట్లు రాళ్లును తొలగించి చదును చేసి సీపీఎం జెండాలను పాతి తెలంగాణ ప్రభుత్వం వెంటనే ఇండ్ల స్థలాలకు పట్టాలు ఇవ్వాలని నినాదాలు చేశారు. అనంతరం సిపిఎం జిల్లా కార్యదర్శి గుగులోతు తిరుపతి నాయక్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 58 జీ.వో నెంబర్ ప్రకారం 120 గజాల ఇండ్ల భూమి స్థలం ఇవ్వాలని ఉందని గుర్తు చేశారు. జగిత్యాల ప్రాంతంలోని అట్టడుగు స్థాయి కటిక నీరు పేద కుటుంబాలకు వెంటనే ఇండ్ల స్థలాల పట్టాలు ఇచ్చి డబుల్ బెడ్రూం ఇండ్లు మంజూరు చేసి ఆదుకోవాలని ప్రభుత్వాన్నీ డిమాండ్ చేశారు. పట్టణంలో కిరాయిలు కట్టలేక రోడ్డున పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తూ బీ.ఆర్. అంబెడ్కర్ వ్రాసిన రాజ్యాంగం ప్రకారం ప్రభుత్వాలు ప్రతి పేదవాడికి కూడు మరియు గూడు కల్పించాలని తెలియజేస్తుందని అన్నారు. పేదల పక్షాన ఇండ్ల స్థలాలు డబుల్ బెడ్రూం ఇండ్లు మంజూరు చేసే వరకు పేదల పక్షాన సీపీఎం పార్టీ పోరాటం చేస్తూనే ఉంటదని తిరుపతి నాయక్ బాధితులకు భరోసా ఇచ్చారు.

# జాతీయ రహదారి పై లారీ బీభత్సం



వాజేడు (ప్రశ్న న్యూస్ )జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం వాజేడు మండలం జగన్నాధపురం వై జంక్షన్ సమీపంలో ఘోర రోడ్డుప్రమాదం చోటుచేసుకుంది ఇసుక లారీ ఢీ కొని వ్యక్తి మృతి వాజేడు ఎస్ ఐ వెంకటేశ్వరరావు మృతదేహాన్ని పరిశీలించగా మండపాక గ్రామానికి చెందిన చిచ్చడి సురేష్ గా గుర్తించారు ఇసుక లారీ టీఎస్ 05 యు డి 4869 గల లారీ ఇసుక లోడ్ తో హైదరాబాద్ వెళుండగా ఈ సంఘటన చోటుచేసుకుంది ఈ ప్రమాదంలో వ్యక్తి నుజ్జు నుజ్జు కాగా డ్రైవర్ పరారీలో వున్నట్టుగా గుర్తించి లారీని స్టేషన్ కు తరలించడం జరిగింది వాజేడు ఎస్సై వెంకటేశ్వరరావు తెలపడం జరిగింది.

## సంపాదకీయం

# కాసింత కపటం

'నిజాన్ని పోలిన అబద్ధమాడి డబ్బు సంపాదించాలి' అంటాడు 'కన్యాశుల్కం'లో రామప్ప పంతులు. అందుకు 'నమ్మినచోట మోసం, నమ్మని చోట లౌక్యం' ప్రదర్శించాలంటాడు. కన్యాశుల్కం మలికూర్పు 1909లో జరిగింది కనుక రచనాకాలం ఇదమిత్థంగా తెలియకపోయినా ఇందులోని పాత్రలన్నీ 1880%--% 1910 కాలం నాటివి. అంటే నాటి మనుషుల జీవనాన్ని తెలిపేవి. వారు పాటించిన విలువలు, తొక్కగల పాతాళాలు, చూపిన చిత్తవృత్తులు, చేసిన టక్కుటమారాలు, హీనత్వాలు, అల్పత్వాలు... ఇవి తెలియాలంటే కన్యాశుల్కానికి మించిన ఆనవాలు లేదు.

వందేళ్ల కాలం తర్వాత కూడా గురజాడ, ఆయన రచించిన 'కన్యాశుల్కం' వర్తమాన విలువను కలిగి ఉండటానికి నాటకంలో గురజాడ ఎంచుకున్న సాంఘిక సమస్య గాంభీర్యం ఎంత మాత్రం కారణం కాదు. సాంఘిక సంస్కరణ కూడా కాదు. పసిపిల్లలను వృద్ధులకిచ్చి పెళ్లి చేయడం, వితంతువుల పెళ్ళిళ్లు నిరాకరించడం, వేశ్యావృత్తి ప్రబలంగా ఉండటం... వీటి నిరసనగా గురజాడ కన్యాశుల్కాన్ని రాసినా కేవలం ఈ కారణం చేతనైతే నాటకం అవసరం ఏ పదేళ్లకో తీరిపోయి కనుమరుగైపోయేది. కన్యాశుల్కం బతికి ఉన్నదీ... ఇక మీదటా బతికి ఉండేదీ... అది కేవలం మనుషుల నిజ ప్రవర్తనల విశ్వరూపం చూపడం వల్లే!

అగ్నిహోత్రావధాన్లకు మెరకపొలం ఉంది. భార్య వెంకమ్మ పసుపూ కుంకాలతో తెచ్చిన పొలమూ ఉంది. ఇరుగింటి గోడ, పొరుగింటి గోడ తనదేనని దబాయించి కలుపుకుంటున్నాడు. పెద్ద కూతురు బుచ్చమ్మను పదిహేను వందలకు అమ్మి, ఆమె విధవగా మారగా తెచ్చి ఇంట్లో పెట్టుకున్నాడు. బుచ్చమ్మ (చనిపోయిన) మొగుడి భూముల్లో వాటా కోసం దావా కూడా తెచ్చాడు. ఇన్ని ఉన్నా బంగారం లాంటి, పసిమొగ్గ వంటి చిన్నకూతురు సుబ్బిని పద్దెనిమిది వందలకు అమ్మడానికి సిద్ధమయ్యాడు%--% అరవై దాటిన, కాటికి కాళు జాపుకున్న లుబ్ధావధాన్లకు! కొడుకు వెంకటేశం పెళ్లి జరగాలంటే చంటిదాన్ని అమ్మాల్సిందేనట. ఈ కాఠిన్యం, కపటత్వం ఎంత వెలపరం!

ఇక కపటుల వరుస చూడండి. డబ్బుపై యావ తప్ప వేరే ఏ లిటిగేషన్ ఎరగని ముసలి లుబ్ధావధాన్లను పెళ్లికి ఎగదోసి, అతగాడు పిల్లకు పుస్తె గట్టి ఇంటికి తెచ్చుకుంటే గనక తన ఇలాకా చేసుకుందామని ఆరాటప్రడుతుంటాడు ఉమనైజర్ రామప్పపంతులు. అప్పటికే అతడు లుబ్ధావధాన్ల పెద్ద కూతురు మీనాక్షిని లొంగదీసుకున్నాడు. మధురవాణిని ఉంచుకున్నాడు. చాలక అన్నెం పున్నెం ఎరగని పసిపిల్లను కబళించేందుకు లుబ్ధావధాన్ల హితం పలుకుతుంటాడు.

గిరీశం ఇంతకన్నా దిగదుడుపు. స్త్రీలపై పడి బతుకుతాడు. పూటకూళ్లమ్మను ఉంచుకుని, ఆమె సరుకుల కోసం దాచుకున్న 20 రూపాయలను కాజేసి మధురవాణికిచ్చి ఆమెను ఉంచుకుంటాడు. సరైన పెద్దమనిషి దొరికితే 'మధురవాణి లాంటి ఇరవై మందిని సప్లై చేస్తానంటా'డు. బుచ్చమ్మ మీద కన్నేసి, విడో మేరేజీ పేరుతో ఆమెను నగానట్రాతో ఉడాయించుకు పోవాలని చూస్తాడు. గిరీశానికి ఇంగ్లిష్ వచ్చు. శ్రమ రాదు. చదువు ఉంది. నీతి లేదు.

మేనకోడలైన సుబ్బిని కాపాడటానికి రంగంలో దిగిన కరటక శాస్త్రికి ఎన్ని సదుద్దేశాలున్నా అతడు మధురవాణికి పాత గిరాకీ. 'ఎవరూ లభ్యం కాకపోతే నేను యాంటీ నాచే' అంటాడు. ఇక ఆవు న్కెయ్యెనా ఇస్తాగానీ

ఖూనీ కేసులో చిక్కుకున్న లుబ్ధావధాన్ల తరఫున సాక్ష్యం చెప్పననే పొలిశెట్టి, లేని దెయ్యాలను సీసాలో బంధించే గవరయ్య, హరిద్వార్‌లో మఠం కడతానని చిల్లర చందాలతో సాయంత్రాలు సారా కొట్లో గడిపే బైరాగి, కేసుంది అనగానే ఎంతొస్తది అనే కానిస్టేబు, చదవక తండ్రిని మోసం చేసే వెంకటేశం... కపటులు.

మనుషులు బతకాలి. బతకడం ముఖ్యమే. అందుకై కాస్తో కూస్తో కపటత్వం అవసరం కావచ్చుగాని అందులోనే సోయి మరిచి కొట్టుకుపోవడమా? తెల్లారి లేస్తే కుత్సితాలు చేస్తూ, ఎదుటి వారి నెత్తిన చేయి పెడ్తూ, ఇతరుల కీడు కోరుతూ, బాగా గడుస్తూ ఉన్నా అత్యాశకొద్దీ విలువలు కాలరాస్తూ, పై అంతస్తుకు చేరేందుకు అయినవారిని కాలదంతూ, కేసులూ కోర్టులని తిరుగుతూ... ఆ కాలం మనుషులను తలుచుకుని గురజాడ%--% సౌజన్యారావు పంతులు రూపంలో కాసింత చింతిస్తూ 'చెడ్డలో కూడా మంచి ఉండదా' అంటాడు.

# ఆహారం... ఒంటబట్టించుకుందామా..!



ఎవరైనా ఉండాల్సిన దానికంటే మరీ పీలగా కనిపిస్తూ ఉంటే అడిగే ప్రశ్న ఒకటుంది. "ఏంటి బాగా తినడం లేదా" అని. ఒకవేళ బాగానే తింటున్నానే అనే జవాబు వస్తే... "మరి తిన్నది ఒంటబట్టడం లేదా... ఒకసారి చూపించుకోకపోయావా?" అని. మనం తిన్న ఆహారం సక్రమంగా జీర్ణమై... అది సరిగా ఒంటికి పడుతుంటే మనం చాలా ఆరోగ్యంగా ఉన్నట్టు లెక్క. కానీ తిన్నది అరగడం లేదా అన్న ప్రశ్న కొన్నిసార్లు నిందాపూర్వకంగా వినిపించవచ్చు. కానీ ఒంటికి పట్టడం లేదా అన్న ప్రశ్న మాత్రం సానుభూతితో వేసేదే. తిన్న ఆహారం ఒంటికి పట్టకపోతే తొలిదశల్లో ఒక చిన్న సమస్యే. కానీ అశ్రద్ధ చేస్తే అదో పెద్ద సమస్య అవుతుంది. దాంతో ఎన్నో ఇబ్బందులూ, ఇక్కట్లూ వస్తాయి. తిన్నది ఎలా ఒంటికి పడుతోంది మొదలుకొని ఒంటబట్టకపోతే వచ్చే సమస్యలూ వాటి పరిష్కార మార్గాలపై అవగాహన కోసం ఈ కథనం.

మనం తీసుకున్న ఆహారం జీర్ణమయ్యాక... పేగుల నుంచి రక్తంలోకి వెళ్లి... అన్ని రకాల పోషకాలు, ఖనిజాలు, లవణాలు అన్ని కణాలకూ చేరతాయి. ఒకవేళ అలా చేరకపోవడాన్ని ఆ సమస్యను 'మాల్‌అబ్జార్‌ప్షన్' అంటారు.

**జీర్ణక్రియ విధానం...** మనం తీసుకున్న ఆహారం చక్కగా అరిగే ప్రక్రియనే జీర్ణక్రియ అంటారు. కానీ అలా జీర్ణం కాకపోతే రకరకాల అనారోగ్యాలు వస్తుంటాయి. ఆహారాన్ని నోట్లో పెట్టుకుని నమలడం మొదలుపెట్టినప్పుడే జీర్ణక్రియ మొదలవుతుంది. ఎందుకంటే... మన పళ్లతో నమలటం వల్ల ఆహారాన్ని మరింత చిన్న చిన్న భాగాలుగా మనందరమూ చేస్తుంటాం. ఈ ప్రక్రియలో జీర్ణక్రియకు నోట్లో ఊరే లాలాజలం తోడ్పడుతుంది. ఇందులోని (సెలైవాలోని) కొన్ని ఎంజైములు ఆహారాన్ని మరింత చిన్నచిన్న రేణువులుగా చేస్తాయి. పొట్ట లేదా ఉదరం ఒక మిక్సర్‌లాగ పనిచేసి, అక్కడ ఊరే హైడ్రోక్లోరిక్ ఆమ్లం సహాయంతో ఆహారమంతా బాగా కలిసిపోయేలా చేస్తుంది. నోటిలోనూ, కడుపులోనూ జరిగే జీర్ణక్రియ కొంత యాంత్రికంగా జరుగుతుంది. అంటే పళ్ల ద్వారా నమిలే ప్రక్రియ యాంత్రికప్రక్రియ అనుకోవచ్చు. ఆ తర్వాత మరికొంత రసాయనికంగా కూడా జరుగుతుంది. అంటే లాలాజలంలోని ఎంజైముల ప్రభావం వల్ల జరిగే క్రియలన్నమాట. అలా పాక్షికంగా జీర్ణమైన ఆహారం... మన అన్నవాహికలో చేరే సమయానికి ఇంకా 'అబ్జార్‌ప్షన్' ప్రక్రియ మొదలుకాదు. అక్కడ కొద్దిపాటి ఘనరూపంలో ఉన్న ఈ పదార్థం చిన్నపేగులలోకి ప్రవేశించగానే అక్కడ ఉండే ఎంజైములు, పాంక్రియాటిక్ ఎంజైములు, పైత్యరసం (బైల్‌జ్యూసెస్)... వీటన్నిటి కారణంగా ఆహారం మరింత చిన్నచిన్న రేణువులుగా మారి, రక్తంలోకి విలీన మయ్యే స్థితికి చేరుకుంటుంది. ఈ ప్రక్రియకు చక్కెర పదార్థాలు, అమైనో యాసిడ్లు, ఫ్యాటీ యాసిడ్లు కూడా సహాయపడతాయి. ఆహారం జీర్ణమయ్యే ప్రక్రియ నెమ్మదిగా చిన్న పేగుల మొదటి భాగం నుంచి ప్రారంభమై చిన్నపేగు చివరిభాగం వరకు కొనసాగుతుంది. ఈ ప్రక్రియలో బి 12 విటమిన్ తప్ప మిగతావన్నీ 'ప్రాగ్జిమల్ చిన్నపేగు' భాగంలో ఇంకుతాయి. చిన్నపేగు చివరి భాగమైన 'ఇలియం'లో బైల్ సాల్ట్స్ ఇంకిపోతాయి. చిన్నపేగులో కోటానుకోట్ల సంఖ్యలో ఉండే 'మైక్రోవిల్లీ' అనే మన చితివేళ్లలా కనిపించే అత్యంత సన్నటి (మైక్రోస్కోపిక్) ప్రొజెక్షన్స్ ఉంటాయి. వీటిని చాపలా పరిస్తే చిన్నపేగు వైశాల్యం దాదాపు 500 చదరపు అడుగుల పైమాటే! కానీ అవన్నీ కేవలం అర చదరపు మీటరు ప్రాంతంలో కుదించుకుపోయి ఉంటాయి. చిన్నపేగు లోని మొదటి భాగాన్ని డియోడనమ్ అంటారు. చిన్నపేగులోని ఎక్కువ భాగాన్ని ఇది ఆక్రమించి ఉంటుంది. ఎంజైములు ఇక్కడే స్రవిస్తాయి. ఇక్కడే సుక్రోజ్, మాల్టేజ్, లాక్టేజ్ విడుదల అయ్యి ఆహారాన్ని చక్కెర రూపంలోకి మారుస్తాయి. చిన్నపేగుల్లో స్రవించే పెప్టిడేజ్ అనే ఎంజైమ్ ప్రోటీన్లు అమైనో యాసిడ్స్‌గా మారుస్తుంది. లైపేజ్ అనే ఎంజైమ్ కొవ్వు పదార్థాలను గ్లిజరాల్, ఫ్యాటీ యాసిడ్లుగా మారుస్తుంది. లాక్టోజ్ అనేది పాలల్లో ఉండే చక్కెరపదార్థం. లాక్టేజ్ అనే ఎంజైమే లేకపోతే మన జీర్ణప్రక్రియలో పాలు లేదా పాలపదార్థాలు అరగనే అరగవు. అలా చేసుకోలేకపోతే కడుపులో గ్యాస్ నిండినట్లయి కడుపు ఉబ్బరం వంటి భావన కలుగుతుంది. కడుపు నిండుగా ఉన్నట్లుగా, అనారోగ్యంగాను ఉన్న ఫీలింగ్ ఉంటుంది. లాక్టోజ్ ఇన్‌టాలరెన్స్ అనే సమస్య ఉన్నప్పుడు పాలు జీర్ణం కాకపోవడంతో ఇలాంటి సమస్యలు ఏర్పడతాయి. కొందరిలో విరేచనాలు కూడా అయ్యే అవకాశం ఉంటుంది. ఆహారం డియోడనమ్‌లోకి చేరగానే... కొన్ని హార్మోన్ల ప్రభావంతో బైల్ ఉత్తేజితం కావడం, పాంక్రియాటిక్ స్రావాలు స్రవించడం జరుగుతుంది. కాలేయం, పిత్తాశయాల నుంచి 'బైల్' స్రావం డియోడనమ్‌కు చేరి... అక్కడున్న కొవ్వుముద్దల పరిమాణాన్ని చిన్న చిన్న గోళాల సైజుకు మారుస్తుంది. చిన్నపేగులు ఆహారాన్ని పూర్తిగా ఇంకిపోయేలా చేసుకోవాలంటే... అది అత్యంత చిన్న రేణువులుగా ఉండితీరాలి. అలా జరగనప్పుడు దాన్ని అజీర్ణం / అజీర్తిగా పరిగణించవచ్చు. జీర్ణప్రక్రియ అనేది క్రమంగా ఒకదానితో మరొకటి ముడిపడిన అత్యంత సంక్లిష్ట ప్రక్రియ. అందుకే జీర్ణ వ్యవస్థ ఓ అతి పెద్ద వ్యవస్థగా చెప్పవచ్చు. ఆ వ్యవస్థలోగాని, జీర్ణప్రక్రియల వరసల్లోగాని ఇక్కడైనా తేడా వస్తే అది అజీర్ణానికి దారి తీసి, ఒంటికి పట్టని పరిస్థితులు ఏర్పడతాయి. అలా ఆబ్జార్‌ప్షన్ సమస్య వస్తుంది.

**పరీక్షలు:** కొన్ని రక్తపరీక్షలు, మల పరీక్ష, ఎండోస్కోపీ, రేడియలాజికల్ పరీక్షలతో ఆహారం ఇంకకుండా పోవడానికి గల కారణాలను తెలుసుకుని, దానికి అనుగుణంగా చికిత్సలు చేయాల్సి ఉంటుంది.

**చికిత్స :** చికిత్సలో రకరకాల పోషకాలు (న్యూట్రియంట్స్, విటమిన్లు), ఖనిజ లవణాలు (మినరల్స్, ఎలక్ట్రోలైట్లు), ద్రవాలు (ఫ్లూయిడ్లు) చాలా అవసరం. అహారాన్ని ఇంకేలా చేసుకునే అబ్జార్‌ప్టివ్ సర్‌ఫేస్ (చిన్నపేగుల్లో నుంచి రక్తంలోకి ఆహారాన్ని శోషణ చేసే ఉపరితలం) దెబ్బ తిన్నా, అక్కడ సర్జరీ అవసరమయినా ఎక్కువ రోజుల పాటు చికిత్స అవసరమవుతుంది. అవసరాన్ని బట్టి పాంక్రియాటిక్ ఎంజైముల వంటి వాటిని నోటిద్వారా అందచేయాలి. కొన్ని సందర్భాలలో ఆహారనియమాలను ఖచ్చితంగా పాటింపజేయాల్సి రావచ్చు. సీలియాక్ వ్యాధి లేదా లాక్టోజ్ ఇన్‌టాలరెన్స్ వస్తే కొన్ని రకాల ఆహారపదార్థాలను ఎప్పటికీ తీసుకోకూడదు. బ్యాక్టీరియా విచ్చలవిడిగా పెరిగి, ఇన్‌ఫెక్షన్ల వంటివి సర్వసాధారణంగా యాంటీబయాటిక్స్ వాడటం వల్ల తగ్గుతాయి. వీటి వాడకం వల్ల క్రిములు పోతాయి. క్రోన్స్ లింఫోమా, టీబీ వంటి వాటికి తగు చికిత్స అందించాల్సి ఉంటుంది. ప్రోబయోటిక్స్ వాడటం ద్వారా పేగులలో జీర్ణక్రియకు ఉపయోగపడే మంచి బ్యాక్టీరియా వృద్ధిచెంది పరిస్థితి బాగా చక్కబడుతుంది. మాల్ ఆబ్జార్‌ప్షన్‌లో ఈ కింద పేర్కొన్న లక్షణాలు మనకు కనిపిస్తాయి. అవి... ✓నీళ్ల విరేచనాలు (డయేరియా) ✓కడుపు ఉబ్బరంగా ఉండటం ✓కడుపు పట్టేసినట్టుగా ఉండటం ✓బరువు తగ్గడం ✓ఆయా విటమిన్లు, ఖనిజ లవణాల ఏయే అనారోగ్యాలు కనిపించాలో అవి కనిపించడం (ఉదాహరణకు ఐరన్ అందకపోవడం వల్ల రక్తహీనత (అనీమియా) ఏర్పడటం ✓చర్మం పాలిపోయినట్లుగా కనిపించడం ✓జింక్ వంటి పోషకాలు అందకపోవడం వల్ల జుట్టు ఊడిపోవడం ✓విటమిన్%--%ఏ అందక రేచీకటి రావడం ✓విటమిన్ కె లోపం కారణంగా రక్తస్రావం ఆగకపోవడం ✓క్యాల్షియమ్ లోపం వల్ల ఆస్టియోపోరోసిస్ ✓తీవ్రమైన నీరసం, నిస్సత్తువ వంటి లక్షణాలు కనిపిస్తాయి.

**కారణాలు :** ✓చిన్నపేగుల్లో ఏవైనా సమస్యలుంటే మాల్‌అబ్జార్‌ప్షన్‌కు ప్రధానంగా అవి కారణం కావచ్చు. చిన్న పేగుల్లో సమస్య వల్ల...

అంటే కొందరిలో జియార్డియా అనే ఏకకణ జీవులు లేదా మరికొన్ని రకాల క్రిములు పేగుల్లోకి చేరడం, హెచ్‌ఐవీ, టీబీ, విపుల్స్ డిసీజ్ వల్ల పేగుల్లోంచి ఆహారం సరిగా రక్తంలో కలవకపోవచ్చు. దాంతోపాటు ఒక్కోసారి పేగుల్లో ఉండే బ్యాక్టీరియా విపరీతంగా పెరగడం వల్ల కూడా మాల్‌అబ్జార్‌ప్షన్ సమస్య రావచ్చు. ✓కొందరిలో తీవ్రమైన కాలేయ సమస్య ఉన్నప్పుడు, పేగుల్లోకి బైల్, పాంక్రియాటిక్ జ్యూస్ సరిగా ప్రవహించకపోవడం వల్ల కూడా ఆహారం సరిగా ఒంటపట్టకపోవచ్చు. ఇలాంటి సందర్భాల్లో మట్టి రంగులో విరేచనం అవుతుంది. ఇది ఒకింత జిగటగా ఉంటుంది.

✓**విటమిన్- కె తగ్గితే అప్పుడప్పుడు విరేచనంలో రక్తం కూడా కనపడవచ్చు.**

✓కొంతమందికి గోధుమ సరిపడదు. ఇలా గోధుమ వల్ల అలర్జీ రావడాన్ని గ్లుటెన్ ఇన్‌టాలరెన్స్ అంటారు. (దీనినే సీలియాక్ వ్యాధి అంటారు). మరికొందరికి ఆవుపాలు, సోయాపాలు పడకపోవచ్చు. అలాగే... ఫ్రక్టోజ్ ఇన్‌టాలరెన్స్, క్రోన్స్ వ్యాధి, రేడియేషన్ ఎంటెరైటిస్, లాక్టోజ్, సుక్రోజ్ లోపించడం. పేగులలో ఉండే ఫిస్టులా, చిన్నపేగులు అతిగా స్పందిస్తూ ఉండటం, డైవర్టిక్యులోసిస్, లింఫోమా, ఐపిఎస్‌ఐడి వంటి పేగు క్యాన్సర్లు, ఇసినోఫిలిక్ గ్యాస్ట్రోఎంటిరైటిస్, సిస్టమిక్ ఎమిలోయిడోసిస్ వంటివాటితో పాటు, డయాబెటిస్, హైపర్‌థైరాయిడిజమ్ వంటి జబ్బులు కూడా మాల్‌అబ్జార్‌ప్షన్‌కి కారణం కావచ్చు. ✓కొన్ని రకాల మందులు సరిపడకపోవడం వల్ల కూడా మాల్‌అబ్జార్‌ప్షన్ సమస్య వస్తుంది.

## యాదాద్రి క్షేత్రం..

# సొబగుల సోయగం



అద్భుత శిల్పకళా నైపుణ్యంతో యాదాద్రిలో పంచనారసింహ క్షేత్రం రూపుదిద్దుకుంటోంది. ఆధారశిల నుంచి రాజగోపురం వరకు నల్లరాతి కృష్ణ శిలలతో నిర్మాణం అవుతున్న ఏకైక ఆలయంగా చరిత్రలో నిలిచిపోనుంది. ఇప్పటికే ప్రధాన ఆలయ పనులన్నీ పూర్తి చేసుకున్న స్వయం భూక్షేత్రం.. త్వరలోనే భక్తులకు పునః దర్శనం కల్పించే దిశగా తుది మెరుగులు దిద్దుకుంటోంది. ఈ ఆలయం భక్తులకు పురాణ ప్రాశస్త్య శోభను కలిగించనుంది. కృష్ణశిలలతో ఇప్పటికే ఆలయాన్ని అంతా నిర్మించారు. ఆలయానికి నలు వైపులా భక్తులను ఆకర్షించే విధంగా రాతి విగ్రహాలను ఏర్పాటు చేశారు.

**నలు దిక్కులా రాతి విగ్రహాలు :** లక్ష్మీనరసింహస్వామి ఆలయ పునఃనిర్మాణ పనులు తుది దశకు చేరుకున్నాయి. ప్రధానాలయాన్ని పురాణ ప్రాశస్త్యమైన రాతి శిలా సౌరభాలను అద్దుతున్నారు. ఆలయానికి వచ్చే భక్తులకు అడుగడుగునా ఆధ్యాత్మిక చింతన కలిగే విధంగా తీర్చిదిద్దుతున్నారు. ఇందులో భాగంగానే ప్రధానాలయ మండపానికి నలుదిక్కులా విమానాలు, ప్రాకార మండపాలపై దేవదేవుడు నృసింహుడి ఇష్టవాహనమైన గరుత్మంతుడి విగ్రహాలను, ఆ విగ్రహాలకు ఇరువైపులా సింహం, శంకుచక్ర నామాలు ఏర్పాటు చేశారు. రెండున్నర అడుగుల ఎత్తుతో గరుత్మంతుడి విగ్రహాలు, ఒకటిన్నర అడుగు ఎత్తుతో సింహపు విగ్రహాలు, శంకు, చక్ర, తిరునామాలను అమర్చారు.

**లోపలి సాలహారాల్లో విగ్రహాల బిగింపు** ప్రధాన ఆలయ మొదటి ప్రాకారంలోని సాలహారాల్లో శ్రీత్రిదండి చినజీయర్ స్వామి సలహాలు, సూచనలతో దేవతా మూర్తుల విగ్రహాలను బిగించే ప్రక్రియను ఇటీవల పూర్తి చేశారు. ప్రధాన ఆలయం మొదటి ప్రాకారంలో సాలహారాల్లో 93 విగ్రహాలను బిగించారు. ఇందులో ప్రధానంగా దశవతారాలు, అష్టలక్ష్మి, నృసింహస్వామి, ఆళ్వారులు, నారాయణమూర్తి వంటి విగ్రహాలను అమర్చారు. ఈ అంతర్, బాహ్య ప్రాకార మండపాల పైభాగంలోని సాలహారాల్లో విగ్రహాలను బిగించాల్సి ఉంది. సుమారు 150 విగ్రహాలు ప్రస్తుతం ఆళ్లగడ్డలో తయారు అవుతున్నాయి. వీటిని ఆలయ ప్రారంభం వరకు బిగించనున్నారు.

**రాజగోపురాల ముందు..** ఆలయానికి నలు దిశలుగా పంచ, సప్త తల రాజగోపురాలను నిర్మించారు. ఈ రాజగోపురాలకు ముందు భాగంలో ప్రత్యేక ఆకర్షణీయంగా రాతి విగ్రహాలను ఏర్పాటు చేశారు. తూర్పు, పడమర రాజగోపురాల ముందు భారీ ఏనుగులు, ఉత్తర, దక్షిణ రాజగోపురాల ముందు భాగాల్లో రాతితో చెక్కిన భారీ సింహం విగ్రహాలను అమర్చారు. తూర్పు రాజగోపురం నుంచి భక్తులు ఆలయంలోకి ప్రవేశించి పడమటి రాజగోపురం నుంచి బయటికి వచ్చే సమయంలో ఈ భారీ ఎనుగు విగ్రహాలు కనువిందు చేయనున్నాయి.

ఇక ఆలయానికి దక్షిణ, ఉత్తర రాజగోపురాల దిక్కుల్లో పర్యటించే సమయంలో సింహం విగ్రహాలు భక్తులను ఆధ్యాత్మిక పారావశ్యంలోకి ముంచెత్తనున్నాయి. ఆలయ సన్నిధిలోని బ్రహ్మోత్సవ మండపం, వేంచేపు మండపం, పుష్కరిణి మండపాలపై ఇప్పటికే గరుత్మంతుడి విగ్రహాలను బిగించారు.

# పోలీసు అధికారుల అవినీతి
# అక్రమాలపై కరువైన నిఘా

- సైబరాబాద్ సైబర్ క్రైమ్ ఎస్సై రాజేందర్ డ్రగ్స్ కేసులో అరెస్టు
- కొంతమంది పోలీసులు డ్రగ్స్ కేసులో కీలక పాత్ర వహిస్తున్నారా.?
- పోలీసు అధికారుల తీరుపై పెరుగుతున్న ఫిర్యాదులు పట్టించుకోని ప్రభుత్వం
- పోలీస్ స్టేషన్ కు వెళ్లాలన్న పోలీసు అధికారుల తీరుపై ఇంకా జంకుతున్న జనం



కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్) దేశంలో నెంబర్ వన్ పోలీస్ వ్యవస్థ తెలంగాణాలోమాత్రమే ఉంది అంటూ పలు సందర్భాల్లో సెంట్రల్ హెూం శాఖ ప్రస్తావిం చడం విదితమే.కానీ తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావించినప్పటి నుంచి పలు మైలురాయి దాటిన విషయాన్ని గుర్తు చేస్తారు నిపుణులు.ఈ పోలీస్ వ్యవస్థ కి ఇంత కీర్తి ప్రతిష్టలు రావడానికి కారణం మాజీ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ మహేందర్ రెడ్డి.దేశంలో ఉన్న మహానగరాల్లో ఒకటైనది హైదరాబాద్. తెలంగాణ రాష్ట్రం 2014 జూన్ రెండో తేదీన నూతన రాష్ట్రంగా పురుడుపోసుకుంది.దేశంలో ఉన్న ఇరవై తొమ్మిది రాష్ట్రంల్లో ఒకటైన తెలంగాణ రాష్ట్రాన్ని నలుగురు మెచ్చే విధంగా పరిపాలన అందించాలనే ఉద్దేశంతో సిఎం కేసిఆర్ సూచనలు మేరకు మాజీ డిజిపి మహేందర్ రెడ్డి నగరం మొత్తం నిఘా నేత్రాలు ఏర్పా టు చేసి , నేరాలను అరికట్టేం దుకు చర్యలు తిసుకున్నారు పోలిస్ శాఖ అధికారులు.అలా ఎన్నో సంస్కరణలు తీసుకువ చ్చిన ఘనత సిఎం కేసిఆర్, మాజీ డిజిపి మహేందర్ రెడ్డి. అలాంటి తెలంగాణ రాష్ట్రం లో అది పోలీసు శాఖలో ఏం జరు గుతుందో అర్థం కావడంలేదు. రాష్ట్రం లో ఏదో ఒక చోట పోలీస్ వ్యవస్థ సిగ్గు పడేలా అధికారులు వ్యవహరించిడం దేనికి సాంకేతికం ఇస్తుందో తెలియట్లేదు.ఉదాహరణకు గతంలో పోలీస్ వ్యవస్థలో ఏ న్నత అధికారులు తీసుకొని నిర్ణయం హైదరాబాద్ కొత్వాల్ సి.వీ.ఆనంద్ తీసుకున్నారు. అది ఏమిటంటే హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో దంప తులను కిడ్నీప్కేసులో ఇన్స్పెక్ట ర్ పాత్ర ఉందని, సర్వీస్ రూల్స్ యాక్ట్ ప్రకారం ఆ అధికారిని విధుల నుంచి తొలగించిన మొట్టమొదటి ఉన్నత అధికారి సి.వీ.ఆనంద్.అది మరువక ముందే నగరంలో అక్కడక్కడా అడపాదడపా పోలీస్ అధికారుల్లో సంఘటనలు చోటు చెసుకుంటున్నాయి.ఈ నెపథ్యంలో ఇటీవల సైబర్ క్రైమ్ పోలీసు లు డ్రగ్స్ ముఠాను అదుపులోకి తీసుకున్నారు.ఈ ముఠా ను పట్టుకున్నప్పుడు ఎస్సైరాజేందర్ ఉన్నారు.ఆ ముఠా నుంచి స్వాధీనం చేసుకున్న డ్రగ్స్‌లో కొంతభాగం చోరికి గురి కావడం అధికారుల్లో ఆశ్చర్యాన్ని కలిగి స్తోంది.అసలు ఏం జరుగు తుందో అర్థం కాకపోవడంతో ఉన్నత అధికారులు ఆదేశాల మేరకు దర్యాప్తు మొదలెట్టారు. విస్తరబోయే నిజాలు బయటకు వచ్చాయి.విచారణ చేపట్టిన అధికారులు ఎస్సై రాజేందర్ ను అదుపులోకి తీసుకున్నారు రాయదుర్గం పోలీసులు.అలాగే ఎస్సై రాజేందర్ పై రాయదుర్గం పోలీస్ స్టేషన్లో కేసు నమోదు. ప్రస్తుతం ఎస్సై రాజేందర్నార్కో టిక్ టీం లో ధులు నిర్వహిస్తున్నారు.గతంలో మహారాష్ట్ర లో చేసిన ఓ ఆపరేషన్లో పాల్గొన్న ఎస్సై రాజేందర్ అక్కడ డ్రగ్స్ ను స్వాధీనం చేసుకున్న విషయం విదితమే.సిజ్ చేసిన డ్రగ్స్‌ను న్యాయ స్థానంలో డిపాజిట్ చేసే సమయంలో తక్కువగా చూపించారు ఎస్సై రాజేందర్. ఉన్నత అధికారులకు అనుమా నం రావడంతో, వారి ఆదేశాల మేరకు ఎస్సై రాజేందర్ ఇంట్లో సోదాలు నిర్వహించారు,అప్పు డు ఆయన ఇంట్లో డ్రగ్స్ లభ్యం కావడంతో ఉన్నత అధికారుల కు సమాచారం ఇవ్వగా, వేంట నే అదుపులోకి తీసుకోవడమే కాకుండా రాయదుర్గం పోలీస్ స్టేషన్ కేసు నమోదు చేశారు.

## సార్ వారి లీలలు అంతా ఇంతా కాదయా..

గతంలో రాయదుర్గం పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహించేటప్పుడు "లంచం"తీసుకుంటూ రెడ్ హ్యాండ్ గా అవినీతి నిరోధక శాఖ అధికారులకు అడ్డంగా బుక్కయ్యాడు.అప్పట్లో అవినీ తి కేసులో ఏసీబీ కోర్టు ఎస్సై రాజేందర్ ని సర్వీస్ నుంచి తొలగిస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు సమాచారం.ఏసిబి కోర్టు ఉత్తర్వులను ఛాలెంజ్ చేస్తూ హైకోర్టు నుంచి స్టే తెచ్చు కున్నారు రాజేందర్. అదిగాక మళ్లీ రాయదుర్గం పోలీస్ స్టేషన్లో నే ఎన్.డి.పి.ఎస్ యాక్ట్ కేసులో అరెస్టు కావడం విశేషం.ఎస్సై రాజేందర్ మారకద్రవ్యాలను మాయం చేయడంతో వెలుగులోకి వచ్చిన ఊహకందని నిజాలు.విధినిర్వహనలో ఉంటు పోలీస్ వ్యవస్థ కి మాయని మచ్చలా మిగిలాడుఈ కిలాడి ఎస్సై ఇలాంటి అధికారులు పోలీసు శాఖలో చాలా వరకే ఉన్నారని వీళ్ళపై ఎలాంటి నిగా లేకపోవడంతో కొంతమంది అధికారులు రెచ్చిపోయి అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నారని ఆరోపణలు ఉన్నాయి. కిందిస్థాయి అధికారులపై అనేక ఆరోపణలు వస్తున్న పోలీసు ఉన్నత అధికారులు స్పందించకపోవడం కఠిన చర్యలు తీసుకోకపోవడం వలన కిందిస్థాయి అధికారులు స్టేషన్ల పరిధిలో చేసే అనేక అవినీతి అక్రమాలు వెలుగులోకి రావడం లేదన్నది నిజమని వీళ్ళ తీరుపై పూర్తిస్థాయి నిగా పెట్టడంతో పాటు ఉన్నత అధికారులు ఫిర్యాదులు అందిన కిందిస్థాయి అధికారులపై కఠిన చర్యలు తీసుకొని ఉద్యోగం నుండి తొలగిస్తే తప్ప ప్రజలకు న్యాయం జరగదు. అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న, ఏసిబి కోర్టులో పెండింగ్లో కేసు ఉన్న కూడా వారి ఆగడాలకు అడ్డూ అదుపు లేకుండా వ్యవహరిస్తున్నారు .అలాంటి వారిపై డీజీపీ నిఘా విభాగం ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## ఎస్ బి విభాగం విఫలమా.?

పోలీసు విభాగంలో అధికారులపై కాస్త కూస్తూ మెగా పెట్టి వాళ్ళ రిపోర్టును ఉన్నత అధికారులకు చేరేవేసే ఎస్ బి విభాగం ఏమాత్రం పనిచేయడం లేదని కేవలం పాస్ కోర్టు లు ఇతర సర్టిఫికెట్ల పరిశీలల్లో పరిమితమై పోయింది

తప్ప పోలీస్ స్టేషన్లో జరుగుతున్న అధికారుల విధుల పట్ల ఏమాత్రం నిఘ పెట్టడం లేదనికొంతమంది ఎస్ బి అధికారులు కానిస్టేబుల్ లో తూతూ మంత్రంగా విధులు నిర్వహిస్తూ తమ పరిధిలో వచ్చే పోలీస్ స్టేషన్లో అధికారులతో హాయ్ బాయి గా ఉంటూ డ్యూటీ పట్ల పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. గతంలో స్టేషన్ పరిధిలో సర్కిల్ ఇన్స్పెక్టర్ సబ్ ఇన్స్పెక్టర్ కానిస్టేబుల్ పై ఎస్ బి అధికారుల నిఘా ఉండేది ఏదైనా అవినీతి అక్రమాలతో పాటు కేసులకు సంబంధించిన అవకావతావకాలు జరిగినప్పుడు ఎస్ బి అధికారులు ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేసి తగిన చర్యలు తీసుకునే విధంగా ఉండేది ప్రస్తుతం ఈ పరిస్థితి లేకపోవడంతో పోలీస్ స్టేషన్ల పరిధిలో ఏం జరుగుతున్నాయో ఏం తెలియడం లేదు మీడియాకు అసలు సమాచారమే ఇవ్వకుండా లోలోపల అనేక అవినీతి అక్రమాలు సెటిల్మెంట్లు జరుగుతున్నాయని ఆరోపణలు ఉన్నాయి.

# ఏఎంసీ "ఛత్రపతి" తలసాని శంకర్ యాదవ్





కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్) సికింద్రాబాద్ వెజిటబుల్ కమీషన్ ఏజెంట్ల అసోసియేషన్ ఎన్నికల్లో పోటీ లేకుండా ఎట్టకేలకు సామరస్య వాతావరణంలో ఏకగ్రీవం చోటు చేసుకుంది.నిన్నటి దాకా గటాటి భద్రప్ప పోటీలో ఉన్నారని, అలాగే గటాటి వర్సెస్ తలసాని ఎన్నికలు నిర్వహించేందుకు సన్నాహాలు జరుగుతున్న నేపథ్యంలో గటాటి భద్రప్ప వర్గీయులు ఆదివారం మధ్యాహ్నం 1:26 నిమిషాలకు రిటర్నింగ్ అధికారి సోమదేవందర్ రెడ్డి ని కలిసి లేఖ అందజేశారు.లేఖ సారాంశం అనివార్య కారణాల వల్ల పోటీ నుంచి స్వచ్ఛందంగా తప్పుకుంటున్నట్లు వివరించడంతో,ఎన్నికల పరివేక్షన అధికారి 2:01 నిమిషాలకు సికింద్రాబాద్ వెజిటబుల్ కమీషన్ ఏజెంట్ల అసోసియేషన్ సభ్యులకు గటాటి భద్రప్పపోటీ లో లేకపోవడం వల్ల తలసాని శంకర్ యాదవ్ యూనానిమస్ గా ఎన్నికయ్యారని వెల్లడించారు.తదనంతరం రేపు సెప్టెంబర్ నాలుగో తేదీన సికింద్రాబాద్ వెజిటబుల్ కమీషన్ ఏజెంట్ల అసోసియేషన్ అధ్యక్షుడిగా ప్రమాణస్వీకారోత్సవంజరుగుతుందన్నారు సోమ.ఏదేమైనా బోయిన్పల్లి మార్కెట్ యార్డు లో సభ్యుల ఉత్కంఠ కి తెర దించిన్నట్లే, ఇక్కడ గటాటి భద్రప్ప, జగన్ మోహన్ రెడ్డిపలువురు సభ్యులు కూడామార్కెట్ అభివృద్ధి కోసం తాము భాగస్వామ్యులం అవుతాం అన్నారు.వీరి కలయిక చూస్తుంటే భవిష్యత్తులో బోయిన్పల్లి మార్కెట్లో సమస్యలపై శంఖారావం ఊదెటట్ల కన్పిస్తున్నారు.ఇదే ఐక్యత తో ముందుకు పోతే అధికారులకు చుక్కలే? డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్కూరగాయల మార్కెట్ యార్డుఅధికారులు, పాలకమండలి ఇబ్బందుల నుంచి ఉపసహనందొరికినట్టే."న్యూస్ టైం తలసాని శంకర్ యాదవ్ ఫోన్ ద్వారా వివరణ కోరగా" నాకు ఇప్పుడేతేలింది సోమ దేవేందర్ రెడ్డి ఫోన్ ద్వారా సమాచారం అందించారు.గటాటి భద్రప్ప ఉపసంహరించుకున్నట్లు, ఏదేమైనా బోయిన్పల్లి మార్కెట్ సభ్యులందరి కృతజ్ఞతలు, అలాగే గటాటి భద్రప్ప, జగన్ మోహన్ రెడ్డి వారి సభ్యులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి పోటీ ముఖ్యం కాదు మార్కెట్ అభివృద్ధే మాఏజెంట్ అనడం చాలా సంతోషంగా ఉందన్నారు తలసాని,వారు తప్పుకోవడం నన్ను అధ్యక్షుడ్ని ఏకగ్రీవం గా ఎన్నుకోవడం నాకు మరింత బాధ్యతతో పదవి అప్పజెప్పారు.ముఖ్యంగా మా సోదరులు సోమ దేవేందర్ రెడ్డి, ఆర్విసి చంద్ర రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి,మిర్యాల శీను,సి.హెచ్ .హనుమంతురావు, బాలమల్లు,బిక్షపతి, అంజి, దేవేందర్,ఎన్.ఎం.సి శ్రీనివాస్ తదితరులు నాఈ అధ్యక్ష పదవి రావడానికిసహకరించిన ప్రతి ఒక్కరికీ పేరు పేరునా ధన్యవాదాలు తెలిపారు తలసాని శంకర్ యాదవ్.అలాగే బోయిన్పల్లి మార్కెట్లో రేపు సెప్టెంబర్ నాలుగో తేదీన ప్రమాణస్వీకారోత్సవం కారిక్రమాం ఉంటుందని, దాని తర్వాత రెండు రోజుల వ్యవధిలో కార్యవర్గ పదవులు ప్రకటిస్తామన్నారు.సికింద్రాబాద్ వెజిటబుల్ కమీషన్ ఏజెంట్ల అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు సోమదేవేందర్ రెడ్డి వివరణ: ఏ ఎం సీ కుటుంబ సభ్యులకు ఈ నెల18/8/23 నాడు నుంచి నేటి వరకు సహయ సహకారం అందించిన ప్రతి సభ్యునికి ధన్యవా దాలు తెలిపారు.అలాగే ఎన్నికలు అనివార్య కావడం వల్ల, తలసాని శంకర్ యాదవ్యూనానిమస్ గా ఎన్నికైన సందర్భంగా శంకరన్నకి నాహృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపారు.అదిగాక ఏఎంసీ అధ్యక్షుడిగా ఎన్నికఅవ్వడంతో సికింద్రాబాద్ వెజిటబుల్ కమీషన్ ఏజెంట్ల అసోసియేషన్ కుటుంబ సభ్యులపై మీ బాధ్యత మరింత పెరిగిందన్నారు సోమ.

# జీ20 సదస్సుకు ముందు మెట్రో స్టేషన్లలో ఖలిస్తాన్ అనుకూల నినాదాలు

న్యూఢిల్లీ : వచ్చే నెల ఆరంభంలో జీ20 సదస్సు జరగనుండగా ప్రతిష్ఠాత్మక సదస్సుకు ముందు పలు ఢిల్లీ మెట్రో స్టేషన్ల గోడలపై ఖలిస్తాన్ అనుకూల నినాదాలు దర్శనమిచ్చాయి. పంజాబి బాగ్, శివాజీ పార్క్, మదిపూర్, పశ్చిమ్ విహార్, ఉద్యోగ్ నగర్, మహారాజా సురజ్‌మల్ స్టేడియం వంటి పలు మెట్రో స్టేషన్ల గోడలపై ఖలిస్తాన్ రిఫరెండం జిందాబాద్, ఢిల్లీ బనేగా ఖలిస్తాన్ వంటి నినాదాలు రాశారు.పలు మెట్రో స్టేషన్లలో నిషేధిత సిఖ్స్ ఫర్ జస్టిస్ (ఎస్ఎఫ్‌జే) కార్యకర్తలు ఈ నినాదాలు రాశారని ఢిల్లీ పోలీసులు ఆదివారం తెలిపారు. నంగ్లోయ్‌లోని ప్రభుత్వ పాఠశాల గోడలపైనా ఇలాంటి రాతలు కనిపించాయని పోలీసులు వెల్లడించారు. ఈ వ్యవహారంపై ఢిల్లీ పోలీస్ స్పెషల్ సెల్ దృష్టి సారించి పలు ప్రదేశాల్లో తమ బృందాలను మోహరించింది.ఢిల్లీ మెట్రో స్టేషన్‌లో ఖలిస్తాన్ అనుకూల నినాదాలు, రాతలను తొలగించామని డీసీపీ (మెట్రో) తెలిపారు. సీసీటీవీ ఫుటేజ్ ద్వారా అనుమానితులను గుర్తించి త్వరలోనే అదుపులోకి తీసుకుంటామని చెప్పారు. కాగా ఢిల్లీలో జీ20 సదస్సు జరిగే సెప్టెంబర్ 10న కెనడాలోని సర్రేలో ఖలిస్తాన్ రిఫరెండం నిర్వహిస్తామని ఎస్ఎఫ్‌జే చీఫ్ గుర్పత్‌వంత్ సింగ్ పన్ను చెబుతున్న వీడియోను ఆ సంస్థ విడుదల చేసిందని ఢిల్లీ పోలీసులు తెలిపారు.




# యాదవుల సామాజిక భవనాన్ని ప్రారంభించిన తలసాని



కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్) సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు పరిధిలో ఉన్న ఒకటవ వార్డులో యాదవుల సామాజిక భవ నాన్ని ప్రారంభించారు. సినిమాటోగ్రఫీ, పశుసంవర్ధక శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్.దేశంలో నెంబర్ వన్ తెలంగాణ రాష్ట్రం, ఇక్కడ పారుతున్న సంక్షేమ పథకాలు ఏ రాష్ట్రంలోఏ ప్రభుత్వాలు అందజేయట్లేదు అలాగే దేశం గర్వించదగ్గ నిర్ణయాలతో సిఎం కేసిఆర్ దూసుకుపోతున్నారని, ప్రజలుహర్షించదగ్గ పథకాలను అమలు చేస్తున్నారు.కుల ప్రాతిపదికన అన్ని కులాలకు న్యాయం జరిగేలా కృషి చేస్తున్నాం.ఈ నేపథ్యంలో సికింద్రాబాద్ కంటోన్మెంట్ దివంగత నేత మాజీ ఎమ్మెల్యే సాయన్న ,సిడిపి నిధుల నుంచి కేటాయించిన ముప్పై లక్షల నిధులతో బోయిన్ పల్లి పరిధిలో ఉన్న యాదవ్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్మాణం పూర్తి చేసుకున్న యాదవ్ సామాజిక భవనాన్ని నేడు నా చేతులు మీదుగా ప్రారంభించడం నిజంగా చాలా సంతోషంగా ఉందన్నారు.ఈకార్యక్రమంలో మల్కాజిగిరి యంపీ నియోజకవర్గం, కంటోన్మెంట్ నియోజకవర్గం ఇన్చార్జ్ మర్రి రాజశేఖర్ రెడ్డి,సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే అభ్యర్థిలాస్యనందిత, కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్ రెడ్డి, మాజీ బోర్డు సభ్యులు లోక్ నాథ్, పాండు యాదవ్, నళిని కిరణ్, అనితాప్రభాకర్, బిఆరెఎస్ సినియర్ నాయకులు ముప్పిడి మధుకర్యాదవ్ వెల్ఫేర్ అసోసియేషన్సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తాం

- ముస్లిం జర్నలిస్ట్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఎండి గౌస్ పాషా



గోదావరిఖని (ప్రశ్న న్యూస్) పెద్దపల్లి జిల్లా ముస్లిం జర్నలిస్ట్ యూనియన్ కార్యవర్గ సమావేశం ఆదివారం పెద్దపల్లి ప్రెస్ క్లబ్ లో నిర్వహించారు.ఈ సమావేశంలో పెద్దపల్లి జిల్లా ముస్లిం జర్నలిస్ట్ యూనియన్ గౌరవ అధ్యక్షులు హమీద్, గౌరవ సలహాదారులు జబ్బార్ ఖాన్, అధ్యక్షులుగా మహమ్మద్ గౌస్ పాషా, ఉపాధ్యక్షులుగా షేక్ జమీల్ హుస్సేన్, ప్రధాన కార్యదర్శిలుగా ఎండి హకీమ్, కోశాధికారిగా సయ్యద్ జుబేర్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమానికి జిల్లాలోని ముస్లిం జర్నలిస్టులు అందరూ హాజరయ్యారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కార్యవర్గాన్ని పూలమాలలు, శాలువల తో సత్కరించి సన్మానించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి గౌస్ పాషా, హకీమ్ లు మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లాలోని ముస్లిం పాత్రికేయులకు ప్రభుత్వం నుండి వచ్చే సంక్షేమ పథకాలను అందించేలా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ముస్లిం జర్నలిస్టుల సమస్యల సాధనకై కృషి చేస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు. సమావేశం అనంతరం ముఖ్య అతిథులుగా హాజరైన పెద్దపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు చింతకింది చంద్రమౌళి, ప్రధాన కార్యదర్శి అశోక్, పెద్దపల్లి జిల్లా జమాతే ఇస్లామీ హింద్ అధ్యక్షులు అబ్దుల్ జావిద్, ఎంఏ హాదిలను సన్మానించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రచార కార్యదర్శి సాబీర్ పాషా, కార్యవర్గ సభ్యులు నసీర్, హాఫీలోద్దీన్, ఇబ్రహీం, ముక్విత్, షబ్బీర్,బిలాల్ ముస్లిం పాత్రికేయులు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ తర్వాత మనకు ఆదర్శం గద్దరే




హైదరాబాద్(ప్రశ్న న్యూస్) విముక్త చిరుతల కచ్చి తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించిన గద్దర్ సంస్మరణ సభలో వి సీ కె పార్టీ జాతీయ అధ్యక్షులు డా. తోల్ తిరుమవలవన్ మాట్లాడుతూ అమరుడు గద్దర్ పోరాటం మొత్తం మతోన్మాద రాజ్యానికి వ్యతిరేకంగా కుల అసమానతలకు వ్యతిరేకంగా చేసాడని, వి సి కె పార్టీ సిద్ధాంతం కూడా అదే అని అన్నారు. గద్దర్ ఆలోచనలు ముందుకు తీసుకుని పోయే ఏకైక పార్టీ మాత్రమేనని అన్నారు. తెలంగాణ లో గద్దర్ స్ఫూర్తితో రానున్న రోజుల్లో ప్రజా ఉద్యమాన్ని కొనసాగిస్తుందని ప్రజల పక్షాన ఉంటూ రాజ్యం తీసుకునే ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాటం కొనసాగిస్తుందన్నారు. ఈ సందర్భంగా ప్రముఖ మేధావి కంచె ఐలయ్య మాట్లాడుతూ ఈ దేశంలోనే అంబేద్కర్ తర్వాత దేశానికి స్ఫూర్తిగా నిలిచింది కేవలం గద్దర్ మాత్రమే అన్నారు. గద్దర్ పోరాటాలను ఆదర్శంగా తీసుకుని యువత పోరాటాలను కొనసాగించినప్పుడే గద్దర్ కి నిజమైన నివాళి అన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు జిలుకర శ్రీనివాస్, గద్దర్ కూతురు వెన్నెల, ప్రముఖ కవి జయరాజు, యాదగిరి, విమలక్క, ప్రో. కోదండరాం, నల్లా సూర్యప్రకాష్, చెరుకు సుధాకర్, దాసోజు లలిత, మచ్చ దేవేందర్, బురం అభినవ్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్, బీజేపీ పార్టీల నుంచి బీఆర్ఎస్‌లో చేరికలు

కుమ్రం భీం ఆసిఫాబాద్ : సీఎం కేసీఆర్ రాష్ట్రంలో అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై వివిధ పార్టీలో నుంచి బీఆర్ఎస్‌లో పెద్ద ఎత్తున చేరుతున్నారని సిర్పూర్‌కాగజ్‌నగర్ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప అన్నారు. కాగజ్ నగర్ పట్టణంలోని ఎమ్మెల్యే నివాసంలో నాగంపేట్, కన్నెపల్లి గ్రామాలకు చెందిన బీజేపీ, కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్‌లో చేరారు. వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..తెలంగాణలో గతంలో ఎన్నడూ లేనంతగా అభివృద్ధి జరుగుతుందన్నారు. సీఎం కేసీఆర్ రాష్ట్రాన్ని దేశంలోనే నంబర్ వన్ స్థానంలో నిలిపారని ప్రశంసించారు. రాబోయే ఎన్నికల్లో మరోసారి బీఆర్ఎస్ పార్టీ గెలువడం ఖాయమన్నారు. పార్టీలో చేరిన ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటామని, మీకు ఎలాంటి అవసరం వచ్చినా అండగా ఉంటూ సహాయ సహకారాలు అందిస్తానని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ కోనేరు కృష్ణ రావు, మున్సిపల్ చైర్మన్ సద్దాం హుస్సేన్, దరి రాములు, తదితరులు ఉన్నారు.

# కళ్లు నలుముకోకండి... కష్టాలు తెచ్చుకోకండి!

కళ్లలో కనుపాపగా పిలిచే నల్లగుడ్డు గోళాకారంలో ఉంటుంది. దానిపైన ఓ పారదర్శకపు పొర కారు అద్దంలా (విండ్‌షీల్డ్) ఉంటుంది. ఆ పొర క్రమంగా త్రిభుజాకారపు పట్టకంలా లేదా ఓ పిరమిడ్ ఆకృతి పొందవచ్చు... లేదా పైకి ఉబికినట్లుగా కావచ్చు. కనుపాప ఇలా 'కోనికల్'గా మారడాన్ని 'కెరటోకోనస్' అంటారు. ఈ సమస్యపై అవగాహన కోసమే ఈ కథనం. ఇది బాలబాలికల్లో పదేళ్ల నుంచి 25 ఏళ్ల మధ్యలో కనిపిస్తుంది. కొందరిలో ముఫ్ఫై ఏళ్ల తర్వాత కూడా కనిపించవచ్చు.

**ఎందుకిలా జరుగుతుందంటే?** కంట్లో ఉండే నల్లగుడ్డు/కంటిపాపపై పొర... ప్రోటీన్లతో నిర్మితమై, సూక్ష్మమైన ఫైబర్‌ల సహాయంతో నల్లగుడ్డుపై అంటుకుని ఉంటుంది. ఇందుకు తోడ్పడే కణజాలాన్ని 'కొల్లాజెన్' అంటారు. ఈ కొల్లాజెన్ బలహీనపడి, కంటిపాపపై పొరను సరిగా అంటుకునేలా చేయనప్పుడు దాని ఆకృతి 'కోన్' లా మారుతుంది. మరీ బలహీనపడ్డప్పుడు ఈ పొర అతిగా పలుచబడి, నెర్రెలు బారవచ్చు కూడా. నార్మల్‌గా 500 మైక్రాన్లుండే ఈ పొర 150 నుంచి 100 మైక్రాన్లంత పలచబడుతుంది. దాంతో కొద్దిగా నలుముకున్నా అది నెర్రెలుబారుతుంది.

**విస్తృతి :** భారత్‌లో దీని విస్తృతి చాలా ఎక్కువ. ఇటీవలి ఓ అధ్యయనం ప్రకారం... ప్రపంచవ్యాప్తంగా దీని విస్తృతి 0.13% మాత్రమే. ఉదా: యూఎస్‌లో ఈ కేసులు 0.54% ఉండగా... మనదేశంలో 2.3 శాతం. ఇరాన్‌లో 2.5% ఉండగా సౌదీ అరేబియాలో 4.79 శాతం. భారత్, పాకిస్తాన్, బంగ్లాదేశ్‌లలో దీని విస్తృతి ఇంకా ఎక్కువ. పాశ్చాత్య దేశాలతో పోలిస్తే భారత ఉపఖండంలో కేసులు 5 నుంచి 8 రెట్లు ఎక్కువ.

**లక్షణాలు :** రెండు కళ్లనూ ప్రభావితం చేస్తుంది. మసగ్గా కనిపించడం ప్రధాన లక్షణం. మసకబారడం రెండు కళ్లలోనూ సమానంగా జరగకపోవచ్చు. ఒక కన్నులోనే ఈ సమస్య రావడం చాలా అరుదు. దృశ్యాలు స్పష్టంగా ఉండవు. దీన్ని డిస్టార్టెడ్ విజన్ అంటారు. ఉదా: సరళరేఖలు ఒంగినట్లు కనిపించవచ్చు.

ఒకే వస్తువు రెండుగా కనిపించవచ్చు. వస్తువు చుట్టూ నీడలా మరో ఇమేజ్ కనిపించవచ్చు. దాన్ని 'ఘోస్ట్ ఇమేజ్' అంటారు. వెలుతురుని కళ్లు భరించలేకపోవచ్చు అరుదుగా కళ్లు ఎర్రబారడం, వాపురావడం జరగవచ్చు. ఈ కేసుల్లో మయోపియా (దగ్గరవి మాత్రమే కనిపించి, దూరం వస్తువులు అస్పష్టంగా ఉండటం) సాధారణం ఆస్టిగ్మాటిజం కూడా రావచ్చు. అంటే గ్రాఫ్‌లోని అడ్డుగీతలూ, నిలువుగీతలూ ఒకేసారి క్రనిపించకపోవచ్చు. ఏవో ఒకవైపు గీతలే కనిపిస్తాయి. కొంతమేర కంటికే కనిపిస్తుంది. నిర్ధారణకు డాక్టర్లు కొన్ని కంటి పరీక్షలు చేస్తారు. కార్నియా షేపు మారడాన్ని తెలుసుకునేందుకు 'కార్నియల్ టొపాగ్రఫీ', 'కార్నియల్ టోమోగ్రాఫీ' (పెంటాక్యామ్) అనే కంప్యూటర్ పరీక్షలతో నిర్ధారణ చేస్తారు.



**చికిత్స :** కార్నియా దెబ్బతినకముందే కనుగొంటే చూపును చాలావరకు కాపాడవచ్చు. దీన్ని అర్లీ, మాడరేట్, అడ్వాన్స్‌డ్, సివియర్‌గా విభజిస్తారు. ఈ దశలపైనే చికిత్స ఆధారపడి ఉంటుంది. అర్లీ, మాడరేట్ కేసుల్లో కొల్లాజెన్‌ను బలోపేతం చేసే చికిత్సలు చేయాలి ఈ దశలో కంటి అద్దాలు మార్చడం/ కాంటాక్ట్ లెన్స్ (రిజిడ్ గ్యాస్ పర్మియబుల్ కాంటాక్ట్స్)తో చికిత్స ఇవ్వవచ్చు కొంతమందిలో ఇంటాక్ట్స్ రింగులు వాడి... కార్నియాను మునపటిలా ఉండేలా నొక్కుతూ చికిత్స చేస్తారు. 'కార్నియల్ కొల్లాజెన్ క్రాస్ లింకింగ్' అనే చికిత్సతో మరింత ముదరకుండా నివారించవచ్చు. ఇది అధునాతనమైనదీ, సులువైనది, ఖచ్చితమైన చికిత్స కూడా. రోగుల పాలిట వరమనీ చెప్పవచ్చు. దీనివల్ల కార్నియల్ ట్రాన్స్‌ప్లాంటేషన్స్ చాలా తగ్గాయి. కొంతమందిలో క్రాస్‌లింకింగ్‌తో పాటు లేజర్ చికిత్స కూడా చేస్తారు. మరికొంతమందిలో క్రాస్‌లింకింగ్‌తో పాటు ఐసీఎల్ అనే లెన్స్‌ను అమర్చుతారు. చివరగా... అడ్వాన్స్‌డ్ దశలోనూ, అలాగే సివియర్ దశల్లో కార్నియల్ ట్రాన్స్‌ప్లాంటేషన్ (కంటిపాప/నల్లగుడ్డు) మార్పిడి చికిత్స చేయాల్సి రావచ్చు. ఆ శస్త్రచికిత్స తర్వాత కాంటాక్ట్‌లెన్స్ ధరించాల్సి ఉంటుంది.

**నివారణ:** పదేళ్ల నుంచి 25 ఏళ్ల వయసు వారు మయోపియా, ఆస్టిగ్మాటిజమ్, కళ్లద్దాలు వాడాక కూడా అస్పష్టంగా కనిపించడం, ఒకే వస్తువు చుట్టూ మరో నీడ (ఘోస్ట్ ఇమేజ్), ఖాళీలు కనిపించడం (హ్యాలోస్), ఒకే వస్తువు రెండుగా కనిపించడం (డబుల్ ఇమేజ్) ఉన్నవారు కెరటోకోనస్ స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకోవాలి. ఫ్యామిలీ హిస్టరీ ఉన్నవారు కూడా స్క్రీనింగ్ తప్పక చేయించుకోవాలి. ఒకవేళ ఈ స్క్రీనింగ్ పరీక్షల్లో ఉన్నట్లు తేలితే... ఎంత త్వరగా చికిత్స తీసుకుంటే అంత మంచిది. కంటి అలర్జీ ఉన్నవారు కూడా కెరటోకోనస్ స్క్రీనింగ్ చేయించుకోవడం మేలు.

**ముప్పు ఎవరెవరిలో ఎక్కువ...** ముప్పు కలిగించే అంశం ఏ మేరకు ముప్పు ఆక్యులార్ అలర్జీ – ముప్పు 1.42 రెట్లు ఎక్కువ కళ్లు నలుముకోవడం– ముప్పు 3 రెట్లు ఎక్కువ ఆస్తమా (అలర్జీ కారణంగా)– ముప్పు 1.9 రెట్లు ఎక్కువఎగ్జిమా (అలర్జీ కారణంగా)– ముప్పు 2.9 రెట్లు ఎక్కువ కుటుంబ చరిత్ర– ముప్పు 6.4 రెట్లు ఎక్కువ తల్లిదండ్రుల్లో ఉంటే ముప్పు 2.8 రెట్లు ఎక్కువ

## అడపాదడపా ఉపవాసాలతో ఆరోగ్య సమస్యలు.. అధ్యయనం




మన వాళ్లలో ముఖ్యంగా ఆడవాళ్లు ఉపవాసాలు చేస్తుండటం చూస్తుంటాం. కొందరు ప్రత్యేక రోజుల్లో ఉపవాసాలు ఉంటే.. మరికొందరు అడపాదడపా ఉపవాసాలు చేస్తున్నారు. లంఖనం పరమౌషధం అనేది మనం వినే ఉంటాం. అయితే, ప్రత్యేక సందర్భాల్లో ఉపవాసం ఉంటే ఆరోగ్యానికి ఏం ఢోకా ఉండదు కానీ, అప్పుడప్పుడు ఉపవాసాలు చేస్తూ డొక్కలు మాడ్చుకుంటే మాత్రం ఆరోగ్య సమస్యలు తప్పవని హెచ్చరిస్తున్నారు వైద్య నిపుణులు. రెగ్యులర్‌గా ఉపవాసం చేయడమే ఇంటర్‌మిటెంట్ ఫాస్టింగ్. దీన్నే 5:2 డైట్ అని కూడా అంటుంటారు. అంటే వారంలో 5 రోజులు నార్మల్‌గా ఆహారాలు తీసుకుని మిగతా 2 రోజులు తిండిపై పరిమితులు పెట్టుకుంటారు. ఈ డైట్ కారణంగా చాలా మంది శరీరం బరువు తగ్గుతుంటారు. కొవ్వు శాతం తగ్గి గుండె సమస్యలు రాకుండా ఉంటాయి. కొన్ని రకాల క్యాన్సర్లు రాకుండా ఉంటాయి. అయితే, బ్లడ్ షుగర్ స్థాయిల్లో తేడాలున్నవారు, గర్భవతులు, బాలింతలు, టీనేజీ అమ్మాయిలు, ప్రెగ్నెన్సీ కోసం ట్రై చేస్తున్నవారు, ఫెర్టిలిటీ ప్రాబ్లమ్స్ ఉన్నవారు ఈ అడపాదడపా ఉపవాసాల జోలికెళ్లకూడదని నిపుణులు హెచ్చరిస్తున్నారు. అడపాదడపా ఉపవాసం చేస్తున్నవారు ఎలాంటి ఆహారాన్ని తీసుకోరు. నీరు, బ్లాక్ కాఫీ, టీ వంటి తక్కువ క్యాలరీలు ఉన్న ఆహారాలు, పానీయాలే తీసుకుంటారు. తృణధాన్యాలు, పండ్లు, కూరగాయలు, లీన్ ప్రోటీన్ వంటి ఆరోగ్యకరమైన ఆహారాలు తీసుకోవాలి. అయితే, ఇంటర్‌మిటెంట్ ఫాస్టింగ్‌పై జరిపిన అధ్యయనం ఫలితాలు ఈటింగ్ బిహేవియర్స్ పత్రికలో ప్రచురించారు. యుక్త వయస్కుల్లో ఈ రకం ఉపవాసాల వల్ల ఎల్లప్పుడూ ఆరోగ్యంగా ఉండకపోవచ్చునని, ఇది క్రమరహితమైన ఆహారపుటలవాట్లకు దారితీయవచ్చునని నివేదిక స్పష్టం చేస్తున్నది. అడపాదడపా ఉపవాసం-ప్రవర్తనలు-తినే రుగ్మతల సైకోపాథాలజీ మధ్య సంబంధం న్నదని ఈ అధ్యయనం చేపట్టిన పరిశోధకులు కనుగొన్నారు. అడపాదడపా ఉపవాసాల కారణంగా ఇన్సులిన్ సెన్సిటివిటీ, గుండె ఆరోగ్యం మెరుగవడం నుంచి అల్జీమర్స్ వ్యాధి, క్యాన్సర్ వంటి రుగ్మతలను నివారించడం వరకు.. అనేక ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉన్నట్లు ఇదివరకే తేలింది. అయితే, ప్రస్తుత పరిశోధకులు మాత్రం భిన్నంగా సూచిస్తుండటం విశేషం. సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌ల ద్వారా రిక్రూట్ చేసుకున్న మహిళలు, పురుషులు, థర్డ్ జెండర్ వ్యక్తుల నుంచి డాటాను సేకరించారు. 2,762 మంది కౌమార, యువకుల డాటాను పరిశోధకులు విశ్లేషించారు. ఈ రకం ఉపవాసం ఇటీవలికాలంలో ప్రాచుర్యం పొందిందని, పెద్ద సంఖ్యలో ప్రజలు ఆచరిస్తున్నారని కనుగొన్నట్లు అధ్యయన రచయిత కైల్ టీ గాన్సన్ తెలిపారు. అయితే, ఈ రకం ఉపవాసాలపై మరింత లోతైన పరిశోధన చేయాల్సిన అవసరం ఉన్నదని ఆయన పేర్కొన్నారు.

# సోంపుతో బరువు తగ్గడం సాధ్యమేనా..? ఎలా తీసుకోవాలి..?



మనలో చాలా మందికి భోజనం చేయగానే నోట్లో వక్కపోడిగానీ, సోంపు గింజలుగానీ వేసుకోవడం అలవాటు. సోంపు గింజలను మౌత్ ఫ్రెషనర్‌గా కూడా వాడుతుంటారు. సోంపును కూరల్లో, స్వీట్ల తయారీలో కూడా వాడుతుంటారు. వక్కపొడి అలవాటు ఆరోగ్యానికి మంచిది కాదు కానీ, సోంపు గింజలు నమలడం చాలా మంచిదని ఆరోగ్య నిపుణులు సెలవిస్తున్నారు. సోంపులో కాల్సియం, మెగ్నిషియం, ఫాస్పరస్, పొటాషియం, ఏ, సీ విటమిన్లు వంటి పోషక విలువలు లభిస్తాయి. సోంపు గింజల్లో యాంటీ ఆక్సిడెంట్లు, ఫైబర్ కూడా పుష్కలంగా ఉంటాయి. సోంపును నిత్యం తినడం ద్వారా శరీరం బరువును తగ్గించుకోవచ్చునని నిపుణులు చెప్తున్నారు. ఈ గింజలను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల జీవక్రియ వేగవంతం అవుతుంది. ఫలితంగా శరీరం బరువు తగ్గడాన్ని పెంచుతుంది. అంతేకాకుండా, ఇవి శరీరంలోని విషాలను విడుదల చేయడానికి, కొవ్వు తగ్గడాన్ని వేగవంతం చేయడానికి ఉపయోగపడుతుంది. సోంపు గింజల్లో కెంప్ఫెరోల్ అనే ఫ్లేవనాయిడ్లు పుష్కలంగా ఉండి శరీరంలోని విషతుల్యాలను తొలగించి అధిక బరువు నుంచి విముక్తి కలిగిస్తుంది. సోపు గింజలను తినడానికి అయిష్టంగా ఉంటే ఫెన్నెల్ టీ తాగడం ఉత్తమమైన మార్గం. బరువును తగ్గించుకోవాలనుకునే వారు కొన్ని కోరికలను తగ్గించుకోవాలి. ఆకలిగా అనిపించినప్పుడు కప్పు ఫెన్నెల్ టీ తాగండం అలవాటు చేసుకోవాలి. ఇది ఆకలిని తగ్గించడమే కాకుండా జీర్ణశక్తిని పెంచుతుంది. ఒక చిటికెడు సోపు గింజలను నీటిలో వేసి మరిగించి ఫన్నెల్ టీ సిద్ధం చేసుకోవచ్చు. మరింత రుచికరంగా చేసుకోవడానికి దీనికి బెల్లం కలుపుకోవచ్చు.



**ఖాళీ కడుపుతో తినడం :** మంచి జీవక్రియలు ప్రారంభించేందుకు ఖాళీ కడుపుతో గోరువెచ్చని నీటిని తీసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాల గురించి మనం వినే ఉంటాం. ఈ నీళ్లలో నిమ్మరసం కలుపుకుంటే మరింత గ్రేట్‌గా మారుతుంది. అదేవిధంగా, ఉదయం పూట సోంపును నీటితో కలిపి తీసుకుంటే శరీరం బరువు తగ్గడానికి గ్రేట్‌గా సాయపడుతుంది. సోంపు తీసుకోవడం వల్ల శరీరంలోని పోషకాలు విడుదలై పలు పొట్ట సమస్యల నుంచి ఉపశమనం కలిగిస్తుంది. ఇది అదనంగా బరువు తగ్గేందుకు సాయపడుతుంది.

**నానబెట్టిన ఫన్నెల్ గింజల నీరు :** అర టీ స్పూన్ ఫన్నెల్ గింజలను ఒక గ్లాసు నీటిలో వేసి రాతంత్రా నానబెట్టాలి. ఉదయం వేళ ఈ నీటిని తాగాలి. ఫన్నెల్ గింజల్లో ఉండే పోషకాలు ఐదు నుంచి ఆరు గంటల వ్యవధిలో నీటిలోకి విడుదలవుతాయి. ఈ నీటిని తాగగానే అన్ని పోషకాలు శరీరంలోకి చేరి ఆకలి కాకుండా చేస్తాయి.

**ఫన్నెల్ సీడ్స్ పౌడర్ :** సోంపు గింజలను రుబ్బుకుని నీటితో కలుపుకుని తాగవచ్చు. పండ్ల సందుల్లో ఇరక్కుంటుందని చాలా మంది బాధపడుతుంటారు. అందుకని సోంపును పౌడర్ మాదిరిగా చేసుకుని నీటిలో కలుపుకుని తాగుతుండాలి. మలబద్ధకం, గ్యాస్, ఎసిడిటీకి చక్కని పరిష్కారం.

**రోస్టెడ్ ఫన్నెల్ సీడ్స్ :** తీపి వస్తువులతో కలిపి తినకుండా చూసుకునేందుకు వీటని కాస్తా రోస్ట్ చేయాలి. ఇలా వేయించిన గింజలకు బ్రౌన్ షుగర్‌గానీ, బెల్లం పొడిని గానీ కలిపి తీసుకోవచ్చు.

# ఫుడ్ పాయిజనింగ్ ఎందుకు జరుగుతుంది..? ఎలా నివారించాలి..?



నిత్యం తీసుకునే ఆహారాల్లో శరీరానికి పడనివి ఉండటం లేదా వాటిలో రసాయనాలు ఉన్నట్లయితే.. అవి మనల్ని ఓ పట్టాన నిల్చోనివ్వవు. ఏ పనీ చేయనివ్వదు. కడుపులో నొప్పి తీవ్ర ఇబ్బంది పెడుతుంది. జ్వరంతో పాటు తలనొప్పి కూడా వేధిస్తుంది. కొన్నిసార్లు చర్మంపై దద్దుర్లు కనిపిస్తాయి. దురద కూడా వస్తుంది. ఇదే ఫుడ్ బోర్న్ ఇల్‌నెస్. దీన్నే ఫుడ్ పాయిజనింగ్ అని కూడా అంటుంటారు. కలుషితాహారం, చెడిపోయిన పానీయాలను తీసుకోవడం వల్ల కలిగే సాధారణ సమస్యగా వైద్యులు పేర్కొంటుంటారు. దీని కారణంగా కడుపులో వికారం, వాంతులు, విరేచనాలు జరుగుతుంటాయి. 60 ఏండ్లు పైబడినవారిలో, చిన్నారుల్లో, గర్భిణీల్లో, మధుమేహం, ఎయిడ్స్, క్యాన్సర్ వంటివి ఎదుర్కొంటున్నవారిలో ఫుడ్ పాయిజనింగ్ ఎక్కువగా కనిపిస్తుంది. జీర్ణవ్యవస్థ బలహీనంగా ఉన్నవారిలో ఫుడ్ పాయిజనింగ్ ఎక్కువగా కనిపిస్తుంది. కలుషితాహారాలు, చెడిపోయిన ఆహారాలతో పాటు కొన్ని రకాల బ్యాక్టీరియా, వైరస్ లేదా హానికారక రసాయనాలు గట్ ఫంక్షన్లకు అంతరాయం కలిగిస్తాయి. మనం తినే ఆహారాల్లో సూక్ష్మక్రిములను చూడలేం. కానీ అవి మన ఆహారాన్ని విషపూరితం చేస్తుంది. మన దేశంలో ఫుడ్ పాయిజనింగ్ అవ్వడానికి ఎక్కువగా ఎంటామీబా ఒక కారణం. క్యాంపిలోబాక్టర్ బ్యాక్టీరియా, సాల్మొనెల్లా బ్యాక్టీరియా, ఈ కోలి బ్యాక్టీరియా, నోరోవైరస్‌ల వల్ల కూడా ఫుడ్ పాయిజనింగ్ అవుతుంది.

ఈ కోలి ఫుడ్ పాయిజనింగ్‌తో సంబంధం ఉన్న సాధారణ బ్యాక్టీరియాల్లో ఇది ఒకటి. ఇది ఎక్కువగా ఉడకని మాంసం, కలుషితమైన నీరు, పాత పిండిలో ఉంటుంది. అందుకే మాంసాన్ని సరిగ్గా ఉడికించి మాత్రమే తినాలని వైద్యులు సలహా ఇస్తుంటారు. బాగా ఉడికించిన మాంసాన్ని తినడం వల్ల క్రిములు తొలిగిపోయి సురక్షితంగా మారుతుంది. మురుగు నీరు, డ్రైనేజీ ఉన్న ప్రాంతాల నుంచి వచ్చిన ఆహారాలను దూరం పెట్టడం ద్వారా ఈ కోలి బ్యాక్టీరియా రాకుండా చూడొచ్చు. ఈ కోలి బ్యాక్టీరియా వ్యాప్తి కారణంగా వాంతులు, వికారం, పొత్తికడుపు నొప్పి కలుగుతుంది. అయితే, ఈ కోలి రకం, శరీరంపై దాని ప్రభావాన్ని బట్టి నీటి, రక్త విరేచనాలు జరిగే ప్రమాదం ఉంటుంది.

**సాల్మొనెల్లాజి** ఈ బ్యాక్టీరియా సాధారణంగా టైఫాయిడ్‌కు కారణమవుతుంది. సాల్మొనెల్లా బ్యాక్టీరియా చాలా కూరగాయల్లో ఉంటుంది. ఇది నీటిలో కూడా ఉంటుంది. ఈ బ్యాక్టీరియా వల్ల కలిగే ఆహార విషాన్ని సాల్మొనెలోసిస్ అంటారు. లూజ్ మోషన్స్, డయేరియా, తీవ్రమైన కడుపు నొప్పితో సహా తేలికపాటి నుంచి పెద్ద గ్యాస్ట్రోఎంటెరిటిస్ సమస్యలు వచ్చే అవకాశాలు ఉంటాయి. ఈ పరిస్థితి సాధారణంగా దీర్ఘకాలిక విరేచనాలకు కారణమవుతుంది.



**విషాన్ని కలిగించే ఆహారాలివే..** పచ్చి లేదా తక్కువగా ఉడికించిన కోడి గుడ్లు పచ్చి లేదా తక్కువగా ఉడికించిన పౌల్ట్రీ, మాంసం పారాయిల్ చేయని ముడి మొలకలు కుళ్ళిన పండ్లు, కూరగాయలు పచ్చి పిండి ఎక్కువ రోజులు నిల్వ ఉంచిన మొలకలు రా షెల్‌ఫిష్, సీఫుడ్ పాలు, చీజ్ వంటి పాశ్చరైజ్ చేయని పాల ఉత్పత్తులు

**ఫుడ్ పాయిజనింగ్ నివారణ ఇలా..** ఆహారాన్ని తయారు చేయడానికి, తినడానికి ముందు చేతులను శుభ్రపర్చుకోవాలి. ముడి ఆహారాలు తినడం మానుకోవాలి. బాగా ఉడికించిన మాంసం మాత్రమే తినాలి జెర్మ్ బ్రీడింగ్ నివారణకు తగిన ఉష్ణోగ్రతల వద్ద ఆహారాన్ని నిల్వ చేయాలి. అపరిశుభ్ర ప్రదేశాల నుంచి ఆహారాన్ని తీసుకోవద్దు. నీరు, ఎనర్జీ డ్రింక్స్ ఎక్కువగా తీసుకోవాలి.

కోలుకునే వరకు మసాలాలు, ఫ్రైడ్ ఫుడ్స్ తీసుకోవద్దు. తులసీ ఆకుల రసం తీసి తేనెతో కలిపి తీసుకోవాలి. నీటిలో నిమ్మరసం, చక్కెర కలిపి తాగాలి. అల్లం ముక్కను బెల్లం, చక్కెరతో కలిపి తినాలి.

అరటిపండ్లు, యాపిల్ తినాలి.

**ఫుడ్ పాయిజనింగ్‌తో వచ్చే సమస్యలివీ..** ఆర్థరైటీస్ కిడ్నీ ఫెయిల్యూర్ రక్తహీనత మెదడు దెబ్బతినడంగమనిక: ఈ కథనం కేవలం పాఠకుల అవగాహన కోసమే అందిస్తున్నాం. ఆరోగ్యానికి సంబంధించి ఏ సమస్యకైనా వైద్యులను సంప్రదించడం శ్రేయస్కరం.

# చర్మ సౌందర్యానికి కీరా



కీరా దోస.. చర్మ సౌందర్యానికి మెరుగుపెడుతుంది. ఒంటికి నిగారింపు ఇస్తుంది. ఇందులోని నీటిశాతం పొడిబారిన చర్మాన్ని మృదువుగా మారుస్తుంది. నల్లటి వలయాలు, మచ్చలు తగ్గించడం లోనూ కీరా ఉపయోగపడుతుంది. అంతేనా, యాంటీ ఏజింగ్ లక్షణాలను పెంచుతుంది. ఈ మూడు పద్ధతులనూ పాటిస్తే ఫలితాలు మరింత బావుంటాయి. టోనర్: తొక్కతీసిన కీరా ముక్కల్ని మెత్తగా రుబ్బి వడకట్టాలి. ఒక టేబుల్ స్పూన్ కీరా రసానికి అంతే మోతాదులో నిమ్మరసం తీసుకుని బాగా కలిపితే.. టోనర్ సిద్ధం. దీన్ని దూదితో ముఖంపై రాసుకుని.. రెండు నిమిషాలపాటు మర్దన చెయ్యాలి. కళ్లు, ముక్కు, నోటి దగ్గర రాసుకుంటున్నప్పుడు జాగ్రత్తగా ఉండాలి. పది నిమిషాల తర్వాత చల్లని నీటితో కడిగెయ్యాలి. ఈ టోనర్‌ను ఒకేసారి సిద్ధం చేసుకుని ఎయిర్‌టైట్ కంటెయినర్‌లో పోసి, ఫ్రిజ్‌లోనూ నిల్వ చేసుకోవచ్చు. వారానికి రెండు మూడుసార్లు వాడితే మంచి ఫలితం కనిపిస్తుంది. స్క్రబర్: ఓ గిన్నెలో ఒక టీ స్పూన్ చక్కెర, ఒక టీ స్పూన్ నిమ్మరసం కలపాలి. ఈ మిశ్రమాన్ని కీరా ముక్కతో తీసుకుని ముఖంపై ఒక క్రమ పద్ధతిలో గుండ్రంగా తిప్పుతూ పది నిమిషాలపాటు రుద్దాలి. ఇరవై నిమిషాల తర్వాత చల్లని నీటితో కడిగెయ్యాలి. ఇలా చెయ్యడం వల్ల ముఖం మీది మృతకణాలు తొలగిపోతాయి. మాస్క్: ఒక గిన్నె తీసుకుని.. సమపాళ్లలో రోజ్‌వాటర్, కీరా రసం వేసి ఒక టీస్పూన్ ముల్తానీ మట్టి జోడించి బాగా కలపాలి. ఆ మిశ్రమాన్ని ముఖానికి పూసుకొని.. ఇరవై నిమిషాల తర్వాత చల్లని నీటితో కడిగేస్తే మంచి ఫలితం ఉంటుంది. వారానికి రెండుసార్లు ఈ మూడు పద్ధతులనూ అనుసరిస్తే ముఖం కాంతిమంతం అవుతుంది.

ప్రజాప్రశ్న



## తెలంగాణలో బీజేపీ నుండే నెక్స్ట్ సీఎం

చెప్పారు. త్వరలో బీజేపీ సీఎం భద్రాద్రిలో పట్టు వస్త్రాలు సమర్పిస్తారని దీమా వ్యక్తం చేశారు. ప్రధాని మోదీ పాలన, ప్రజల మద్దతుతో తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వస్తుందన్నారు. బీఆర్ఎస్ వాళ్లు బీజేపీ నేతలు, కార్యకర్తలపై దాడులు చేసి, అక్రమ కేసులు బనాయిస్తున్నారని ఆరోపించారు. ఇలాంటి మూర?పు చర్యలకు బీజేపీ శ్రేణులు భయపడవన్నారు. కిషన్ రెడ్డిని, బండి సంజయ్ ను కేసీఆర్ అక్రమంగా నిర్బంధించారని.. ఈటల రాజేందర్ ను అసెంబ్లీ నుంచి బయటకు పంపించారంటూ మండిపడ్డారు. కేసీఆర్ భక్తుల మనోభావాల్ని అర్థం చేసుకోవడం లేదు. కారు గుర్తు భద్రాచలం వద్దకు వస్తుంది కానీ, ఆలయంలో అడుగుపెట్టదన్నారు. ఎందుకంటే కారు స్టీరింగ్ ఎంఐఎం చేతిలో ఉందన్నారు. త్వరలో బీజేపీ సీఎం భద్రాచలంలో పట్టు వస్త్రాలు సమర్పిస్తారని పేర్కొన్నారు. బీఆర్ఎస్ తో తమకు ఎలాంటి పొత్తు లేదని అమిత్ షా మరోసారి స్పష్టం చేశారు. ప్రధాని మోదీ పాలన కారణంగా తెలంగాణలోనూ సంపూర్ణ మెజారిటీతో బీజేపీ ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందన్నారు.

### కాంగ్రెస్ 4జీ పార్టీ, బీఆర్ఎస్ 2జీ పార్టీ

కాంగ్రెస్ అంటే వంశపారపర్యంగా పాలించే 4జీ పార్టీ అని, బీఆర్ఎస్ పార్టీ 2జీ పార్టీ అన్నారు అమిత్ షా. కాంగ్రెస్ అంటే జవహర్ లాల్ నెహ్రూ, ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ, ఇప్పుడు రాహుల్ గాంధీ పార్టీ అన్నారు. ఒవైసీ పార్టీ ఎంఐఎం 3జీ పార్టీ అన్నారు. బీఆర్ఎస్ అయితే కేసీఆర్, కేటీఆర్ తో 2జీ పార్టీగా ఉందని సెటైర్లు వేశారు. అధికారంలోకి వచ్చేది 2జీ, 3జీ, 4జీ పార్టీలు కాదని, ప్రజల పార్టీ నరేంద్ర మోదీ పార్టీ బీజేపీ అధికారంలోకి వస్తుందన్నారు. సీఎం కేసీఆర్ పేదలకు డబుల్ బెడ్రూల్ ఇళ్లులు కట్టించలేదని, రైతులకు రుణాలు మాఫీ చేయలేదని, అన్ని వర్గాలను 9 ఏళ్లుగా మోసం చేస్తున్నారని అమిత్ షా ఆరోపించారు. కాంగ్రెస్ రైతుల కోసం బడ్జెట్ లో కేవలం 20 వేల కోట్లు పెడితే ప్రధాని మోదీ రైతుల కోసం లక్ష కోట్ల బడ్జెట్ తెచ్చారన్నారు. ధాన్యం సేకరణ విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం 475 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరిస్తే మోదీ ప్రభుత్వం 900 లక్షల మెట్రిక్ టన్నుల వరిధాన్యాన్ని సేకరించిందన్నారు. బియ్యం మీద కనీస మద్దతు ధర 67శాతం పెంచింది బీజేపీ ప్రభుత్వం. 11 కోట్ల మంది రైతులకు, 2.60 లక్షల కోట్ల కిసాన్ సమృద్ధి నిధిని అందిస్తోందని, 10వేల ఎఫ్పీఓలను మోదీ ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందన్నారు.

# పండగ సీజన్ వచ్చేసింది

భారత్‌కు ఇస్రో అందించింది. దీంతో దేశ విదేశాల్లో ఇస్రో సాధించిన విజయాన్ని సెలబ్రేట్ చేసుకుంటున్నారు. ఈ క్రమంలోనే ప్రధాని నరేంద్ర మోదీ విదేశీ పర్యటన ముగించుకుని నేరుగా బెంగళూరులోని ఇస్రో శాస్త్రవేత్తలను కలిసి వారిని అభినందించారు. తాజాగా ప్రధాని మరోసారి చంద్రయాన్ 3 ప్రయోగం గురించి మాట్లాడారు. చంద్రయాన్ 3 విజయంతో భారత్‌లో పండగల సీజన్ ఆగస్టు 23 వ తేదీనే మొదలైందని పేర్కొన్నారు.ఢిల్లీలో కొనసాగుతున్న బీ-20 సదస్సులో తాజాగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రసంగించారు. ప్రస్తుత పారిశ్రామిక యుగంలో డిజిటల్ విప్లవానికి భారత్ దిక్సూచిగా మారిందని మోదీ వెల్లడించారు. క్రిప్టో కరెన్సీ సమస్యల పరిష్కారంతోపాటు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌ను అసాంఘిక కార్యకలాపాలకు కాకుండా అవసరమైన వాటి కోసం వినియోగించేందుకు ఇంటర్నేషనల్ ఫ్రేమ్‌వర్క్ అవసరమని ఈ సందర్భంగా ప్రధాని మోదీ గుర్తు చేశారు. వరల్డ్ డెవలప్‌మెంట్ అనేది ఇంటర్నేషనల్ ట్రేడ్‌పై ఆధారపడి ఉంటుందని దాన్ని మరింత ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. ఇందులో సప్లై చైన్ విధానం చాలా కీలకమని తెలిపారు. ఈ సందర్భంగా భారత్‌లో గత ఐదేళ్లలో దాదాపు 13.5 కోట్ల మంది పేదరికం నుంచి బయటపడ్డారని పేర్కొన్నారు.అయితే మన్ కీ బాత్ 104 వ ఎపిసోడ్‌లో మాట్లాడిన మోదీ.. భారత్ విజయానికి చంద్రయాన్ 3 సక్సెస్ ఎప్పటికీ ప్రతీకగా నిలుస్తుందని కొనియాడారు. ఈ మన్ కీ బాత్ కార్యక్రమంలో దేశంలో జరుగుతున్న వివిధ అంశాల గురించి ప్రస్తావన తీసుకువచ్చిన ప్రధాని పలు రంగాల నుంచి వివిధ రకాలైన ప్రజలతో సంభాషించారు. ఈ సందర్భంగా తెలుగు భాషా దినోత్సవ శుభాకాంక్షలు చెప్పారు. చంద్రయాన్ 3 ప్రాజెక్టు మహిళా సాధికారతకు చిహ్నంగా నిలిచిందని ప్రధాని కొనియాడారు. సెప్టెంబరు రెండో వారంలో భారత్ జీ 20 సమావేశాలకు ఆతిథ్యం ఇస్తోందని వెల్లడించారు. గతంలో ఎప్పుడూ లేని విధంగా సుమారు 40 దేశాలకు చెందిన ప్రతినిధులు హాజరు కానున్నారని చెప్పారు. క్రీడల్లో ప్రస్తుతం భారత్ భారీ విజయాలు సాధిస్తోందని తాజాగా చైనాలో జరిగిన ప్రపంచ విశ్వవిద్యాలయాల క్రీడల్లో చాలా మంది భారతీయులు పతకాలు సాధించారని గుర్తు చేశారు. మరోవైపు ఈ ఏడాది స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా దాదాపు 10 కోట్ల మంది జాతీయ పతాకంతో సెల్ఫీ దిగారని వెల్లడించారు.

## ఏ మూల చూసినా టీడీపీ

చేసిన టీడీపీ. మహానాడులో ప్రకటించిన మినీ మేనిఫెస్టోని ప్రజల్లోకి మరింతగా తీసుకెళ్లేందుకు ప్రయత్నిస్తోంది. బాబు ష్యూరిటీ- భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంపై విస్తృత స్థాయి సమావేశంలో చంద్రబాబు టీడీపీ నేతలకు దిశానిర్దేశం చేశారు.

### ఓ వైపు లోకేష్ పాదయాత్ర - మరో వైపు చంద్రబాబు పర్యటనలు

తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబునాయుడు గతంలో వన్ మ్యాన్ ఆర్మీ అన్నట్లుగా వ్యవహరించేవారు. అంతా ఆయన భుజాలపై మోసేవారు. ఇతరులకు మోసే సామర్థ్యం ఉన్నా బాధ్యతలు పంచేవారు కాదు. కానీ ఇప్పుడు ఆయన పనితీరులో హఠాత్తుగా మార్పు వచ్చింది. మొత్తం వ్యవహారాలను వికేంద్రీకిరంచారు. తాను చేయాల్సినవి మాత్రమే తాను చేస్తున్నారు. అందరికీ పని చెప్పారు. చంద్రబాబు జిల్లాల పర్యటనలు, లోకేష్ పాదయాత్ర, మహిళా శక్తి, ఇసుక సత్యాగ్రహం వంటి కార్యక్రమాలతో ఇలా రాష్ట్రంలో ఏ మూల చూసినా టీడీపీ కార్యక్రమాలే జరుగుతున్నాయా అన్నంతగా తెలుగుదేశం పార్టీ ప్రజల్లోకి వెళ్తోంది. ఒక దాని తర్వాత ఒకటి కాకుండా ఒకటి కొనసాగుతూండాగనే మరో ప్రచార కార్యక్రమం ప్లాన్ చేసుకున్నారు. ఎక్కడా గందరగోళం లేకుండా నేతలంతా ఏదో ఓ కార్యక్రమంలో బిజీ అయ్యేలా ప్రచార కార్యక్రమంలో పాల్గొంటూడటంతో టీడీపీ మాత్రమే సీరియస్‌గా రాజకీయాలు చేస్తోందా అన్న అభిప్రాయం కల్పించేలా చేస్తున్నారు.

### పూర్తి స్థాయిలో బయటకు వచ్చిన క్యాడర్

గత ఎన్నికల్లో ఓటమి ఆ తర్వాత ప్రభుత్వ వేధింపుల కారణంగా క్యాడర్,లీడర్ చాలా వరకూ సైలెంట్ గా ఉండిపోయారు. వారందర్నీ పూర్తి స్థాయిలో యాక్టివ్ అయ్యేలా చంద్రబాబు చేశారు. వరుసగా ఇన్ని కార్యక్రమాలు చేపడుతూంటే ఏ పార్టీ క్యాడర్ అయినా కాస్త ఆలసిపోతారు. కానీ టీడీపీలో కొత్త ఉత్సాహం నింపే ప్రయత్నం చేస్తున్నారు. ఊహించని పార్టీ అగ్రనేతలు కష్టపడుతూండటం కార్యకరక్తలందరికీ భరోసా ఇస్తూండటంతో అందరూ ధైర్యంగా ముందుకు వస్తున్నారు. ఈ క్రమంలో తమ సహజసిద్ధ నెమ్మదైన స్వభావాన్ని వదిలించుకున్నారు. జనాల్లోకి వెళ్తూంటే వైసీపీ నేతుల దాడులు చేస్తున్నారు భయపడితే అదే సమస్య అవుతుందని కేసులైనా సరే తిరగబడి కొట్టడం ప్రారంభించారు. ఇపగ్పటి వరకూ ఆత్మరక్షణ ధోరణిలో ఉండేవారు ఇప్పుడు ఎదురు దాడి చేస్తున్నారు. ఇవన్నీ టీడీపీ క్యాడర్ పూర్తి స్థాయిలో యాక్టివ్ అవడానికి కారణం అయ్యాయని అనుకోవచ్చు.

# వలసవాదుల ఆశలు నెరవేరేనా.?

ప్రకటించేందుకు సిద్ధమవుతుంది. కాంగ్రెస్ నుంచి పోటీ చేయాలనుకున్న వారి నుంచి దరఖాస్తులను స్వీకరించే గడువు కూడా ముగిసింది.దీంతో బీఆర్ఎస్ టిక్కెట్ దక్కని నేతలు కాంగ్రెస్ లో చేరాలనుకుంటున్నా, అక్కడ టికెట్ దక్కుతుందో లేదో అనే అనుమానం మొదలైంది. రెండు రోజుల క్రితమే కాంగ్రెస్ టికెట్ కు దరఖాస్తు ముగియడంతో, కాంగ్రెస్ లో చేరితే తమ రాజకీయ భవిష్యత్తు ఎలా ఉంటుందనే విషయంపైనే గందరగోళానికి గురవుతున్నారు. కాంగ్రెస్ టికెట్ కోసం ఇప్పటికే ఆశావాహులంతా దరఖాస్తు చేసుకున్నారు. రేపటి నుంచి ఆ దరఖాస్తుల ఒడబోత కార్యక్రమం మొదలు పెట్టనున్నారు. దీంతో ఇప్పుడు కాంగ్రెస్ లో చేరితే తమకు టిక్కెట్ వస్తుందా లేదా అని విషయంపై బీఆర్ఎస్, బీజేపిలోని అసంతృప్త నేతలు గందరగోళంలో ఉన్నారు. ఆలాగే కాంగ్రెస్ లో చేరినను, తమకు టికెట్ దక్కకపోతే పరిస్థితి ఏమిటనే దానిపైన ఆరా తీస్తున్నారు. వచ్చే ఎన్నికల్లో పోటీ చేసే ఆశావాహుల నుంచి కాంగ్రెస్ ఈనెల 18 నుంచి 25 వరకు దరఖాస్తులు స్వీకరించింది. 119 అసెంబ్లీ నియోజక వర్గాలకు దాదాపు 1,000 కి పైగా దరఖాస్తులు అందాయి. కొన్ని కొన్ని నియోజక వర్గాలకు సగటున పది నుంచి ఇరవై మంది వరకు పోటీ పడుతున్నారు. ఈ నేపథ్యంలో పాత వారికి కాకుండా, కొత్త వారికి అవకాశం ఇస్తారా అనేది గందరగోళంగా మారింది. కొత్తగా పార్టీలో చేరిన వారి కోసం టికెట్ నిబంధనల్లో మార్పులు చేస్తే పాత నేతల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తం అవుతుంది అనే ఆందోళన నెలకొంది. ప్రస్తుతం కాంగ్రెస్ లో చేరాలనుకునే వారంతా ఈ విషయంలోనే ఆలోచనలో పడ్డారట.

## బెయిల్‌పై ఏ నిందితుడు ఇన్నేళ్లు బయటలేడు

ఇంజిన్ ప్రభుత్వమే కొనసాగుతోందని విమర్శించారు. ఎన్నికల్లో గెలిపిస్తే కేంద్రం మెడలు వంచుతానని జగన్ మోహన్ రెడ్డి ప్రజలను మోసం చేశారని అన్నారు. సీఎం అయ్యాక వైఎస్ జగన్ తనపై ఉన్న కేసులకు భయపడి పోయారని అన్నారు. అందుకే ప్రధాని నరేంద్ర మోదీకి లొంగిపోయారని ఆరోపించారు. బీజేపీ బారి నుంచి దేశాన్ని, ప్రజలను కాపాడేందుకు పోరాటం చేస్తామన్నారు. దేశాన్ని దుర్మార్గుడైన మోదీ పాలిస్తున్నారని మండిపడ్డారు. బీజేపీ ప్రభుత్వం, మోదీ ప్రభుత్వం పోవాలన్నారు. మోదీ దత్త పుత్రుడు ఏపీ సీఎం జగన్ అన్నారు. పేరుకు వైసీపీ పార్టీ అని, కానీ బీజేపీ ముసుగుపార్టీ అన్నారు. మేక వన్నె పులుల్లా బీజేపీకి అనుకూలంగా ఉన్నారని అన్నారు. పైకి వైసీపీ ముద్ర లోపల బీజేపీ ముద్ర వేసుకుని రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. దేశంలో మోదీని దించేందుకు 26 పార్టీలతో రాజకీయ వేదిక ఏర్పడిందని, ఆగస్టు 31 లేదా సెప్టెంబర్ 1న ముంబై వేదికగా సమావేశం జరగబోతోందన్నారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వాన్ని ఓడించేందుకు పోరాటం చేస్తామన్నారు. ఏపీ తెలంగాణల్లో అధికార పార్టీలు పైకి బీజేపీ వ్యతిరేకంగా ఉన్నా లోపల మాత్రం మిత్ర పక్షాలే అన్నారు. చేసిన తప్పుల నుంచి బయట పడడం కోసం బీజేపీకి మద్దతు ఇస్తున్నాయని అన్నారు. కేవలం కవిత కోసం కేసీఆర్, ఏపీలో తనను రక్షించుకోవడానికి జగన్ బీజేపీకి వత్తాసు పలుకుతున్నారని అన్నారు. ఎన్నో కేసుల్లో నిందితుడిగా ఉన్న జగన్ బెయిల్‌పై బయట ఉన్నారని గుర్తు చేశారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఏ నిందితుడూ ఇన్నేళ్లు బెయిల్‌పై బయట ఉండలేదని వ్యాఖ్యానించారు.

### బీజేపీవి బ్లాక్ మెయిలింగ్ రాజకీయాలు

రామకృష్ణ మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోదీ ప్రభుత్వం బ్లాక్ మెయిలింగ్ రాజకీయాలకు పాల్పడుతోందన్నారు. బీజేపీకి వ్యతిరేకంగా ఉన్న రాష్ట్రాలపైకి సీబీఐని పంపుతున్నారని, ఐటీ తనిఖీలకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. అవసరం అయితే ఈడీ దాడులకు దిగుతున్నారని విమర్శించారు. అనుకూలంగా ఉన్న వారికి మరో రకంగా చూస్తున్నారని అన్నారు. సీఎం జగన్ ప్రధాని మోదీకి వత్తాసు పలకడం వల్లే ఇంతకాలం పాటు బెయిల్‌పై ఉండగలుతున్నారని విమర్శించారు. మాజీ మంత్రి వివేకానందరెడ్డి హత్య జరిగి నాలుగేళ్లు గడిచినా నేటికీ ఆ కేసు తేలలేదన్నారు. పులివెందులకు వెళ్లి చిన్న పిల్లాడిని అడిగినా వివేకాను హత్య చేసింది ఎవరనే విషయం చెబుతారన్నారు. సీబీఐ మాత్రం ఇంకా విచారణ కొనసాగిస్తుండటం విడ్డూరంగా ఉందని విమర్శించారు. అమిత్ షా కనుసన్నలో ఈడీ, సీబీఐ పనిచేస్తున్నాయని అన్నారు. ఏపీలో అభివృద్ధి ఆగిపోయిందని విమర్శించారు. సీఎం సమావేశానికి రూ.50 లక్షలు ఇచ్చే పరిస్థితిలో లేదన్నారు. రాష్ట్రం దివాళా తీసిందన్నారు. రాష్ట్రాన్ని రక్షించండి - దేశాన్ని కాపాడండి నినాదంతో ప్రజల్లోకి వెళ్తామన్నారు. కేంద్రంలో మోదీని, ఏపీలో జగన్ మోహన్ రెడ్డిని గద్దె దించేందుకు పోరాటం చేస్తామన్నారు.

## చందమామపై వేడిని కొలిచిన ప్రజ్ఞాన్ రోవర్

డేటాను విక్రమ్ ల్యాండర్ ద్వారా భూమికి చేరవేసింది. ఓ గ్రాఫ్ రూపంలో ఈ సమాచారాన్ని అందించింది. దీనిపై ఇస్రో ఓ ప్రకటన చేసింది. చంద్రుడి దక్షిణ ధృవంలో ఎలాంటి ఉష్ణోగ్రతలు ఉంటాయన్న దానిపై ఇప్పటివరకు ఇదే తొలి సమాచారం అని వెల్లడించింది.

# కమ్యూనిస్టులతో కాంగ్రెస్ దోస్తానా.?

పోటీ చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు ప్రకటించాయి. మరో వైపు కలిసి వచ్చే పార్టీలతో ఎన్నికలకు సిద్ధంగా ఉన్నట్లు పరోక్షంగానే ఇరు పార్టీలు తమ సమ్మతిని వ్యక్త పరుస్తు ఒక్క బీజేపీకి మాత్రమే తాము వ్యతిరేకమన్న విషయాన్ని ఊటంకిచాయి.

### వామపక్షాల నాయకులకు థాక్రే ఫోన్

రాష్ట్రంలో బీఆర్ఎస్ తో బేరం బెడసికొట్టడంతో ప్రత్యామ్నాయంగా ఉన్న కాంగ్రెస్ పార్టీ వైపు కమ్యూనిస్టులు చూస్తున్నట్లు రాజకీయ వర్గాల్లో గుసగుసలు వినిపిస్తున్నాయి. మరోవైపు తెలంగాణలో వచ్చే ఎన్నికల్లో అధికారంలోకి రావాలని కాంగ్రెస్ పార్టీ గట్టిగా ప్రయత్నాలు చేస్తు కేసీఆర్ సర్కార్‌ను గద్దె దించేందుకు వ్యూహాలు రచిస్తుంది. ఈ నేపథ్యంలో రాష్ట్రంలోని వామపక్షాలకు దగ్గర కావాలని తెలంగాణ కాంగ్రెస్ ప్రయత్నాలు చేస్తోంది. ఈ క్రమంలోనే ఉభయ కమ్యూనిస్టు పార్టీల రాష్ట్ర స్థాయి నాయకులకు రాష్ట్ర కాంగ్రెస్ ఇంచార్జ్ మానిక్ రావ్ థాక్రే ఫోన్ చేసినట్లు సమాచారం.ఈ నేపద్యంలోనే పొత్తులపై కమ్యూనిస్టులతో చర్చలు జరుగుతున్నాయని కాంగ్రెస్ నాయకులు ప్రకటించడం గమనార్హం. ఇదే విషయంలో కమ్యూనిస్టుల పొత్తులపై ఏఐసీసీ అధినేత మల్లీకార్జున ఖర్గే రాష్ట్ర నాయకులతో చర్చించినట్లు సమాచారం.ఈ నేపద్యంలోనే కేసీఆర్ నయవంచనకు గురై కామ్రేడ్స్ మోస పోయారని, కమ్యూనిస్టు పార్టీల పొత్తులపై చర్చలు జరుగుతున్నాయని పలువురు కాంగ్రెస్ ముఖ్య నాయకులు స్పష్టంచేశారు.

### హస్తంతో దోస్తీ వ్యతిరేకం కాదన్న కామ్రేడ్స్

రాజకీయ రణక్షేతంలో ప్రజాతంత్ర, లౌకిక పార్టీలు, కలిసి వచ్చే ఇతరులతో ఎన్నికలకు వెళ్లాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు వెల్లడించగా, కాంగ్రెస్ పార్టీ మాకు శత్రువు కాదని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం స్పష్టం చేస్తు బీఆర్ఎస్ పార్టీని ఓడించడమే ఎన్నికల నినాదంగా ముందుకు వెళ్తామని ప్రకటించారు. దీన్ని తమకు అనుకూలంగా మార్చుకోవడానికే కమ్యూనిస్ట్ పార్టీలతో కాంగ్రెస్ చర్చలు జరుపుతున్నట్లు తెలుస్తోంది. ఈరోజు (ఆగస్ట్ 27) సీపీఎం రాష్ట్ర కార్యవర్గ సమావేశాలు ఉండగా తర్వాత మరో రోజు కమ్యూనిస్టుల ఉమ్మడి సమావేశం ఉంటుందని,ఆ రోజు పోటీ చేసే స్థానాలు, ఎన్నికల వ్యూహంపై చర్చలు ఉంటాయని సమాచారం. ఈ చర్చల సందర్భంలోనే కాంగ్రెస్‌తో పొత్తు ఉండాలా వద్దా అనే దానిపై కమ్యూనిస్టులు సమాలోచనలు చేస్తారని తెలిసింది. మరోవైపు కాంగ్రెస్ వ్యూహాలు రచిస్తు కమ్యూనిస్టులతో పొత్తులు కుదిరితే ఎక్కువ సీట్లను వారు డిమాండ్ చేయకుండా ఉండేందుకు వ్యూహాలు పన్నుతున్నారు. కాంగ్రెస్ తో పొత్తులపై సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు మాట్లాడుతు తనకు కాంగ్రెస్ నేతలు ఎవరు ఇప్పటి వరకు ఫోన్ చేయలేదని స్పష్టం చేశారు. మరోవైపు కాంగ్రెస్ నేతలు వస్తే తాము సుముఖంగానే ఉన్నట్లు తెలిపారు.

# రాహుల్ గాంధీయే ప్రధాని అభ్యర్థి

చూసి ఎన్డిఏ భయపడిపోయిందని సెటైర్లు వేశారు. 50% ఓట్లు రాబట్టుకునేందుకు ఎన్డిఏ కృషి చేస్తోందన్న అంశంపైనా స్పందించారు.

### ఇందిరా గాంధీ వల్లే ఇస్రో అభివృద్ధి

2014లో నరేంద్ర మోదీ అధికారంలోకి రావడానికి కారణం కాంగ్రెస్‌యేనని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు గహ్లోట్. ప్రధాని మాట తీరుపైనా విమర్శలు గుప్పించారు. రానున్న ఎన్నికల్లోనూ తానే ప్రధాని అవుతానని మోదీ చెప్పడాన్ని ఖండించారు. ప్రజాస్వామ్యంలో ఎవరు ఎప్పుడు ఎలా అధికారంలోకి వస్తారో చెప్పలేమని వెల్లడించారు. అయినా ఎవరు గెలవాలన్న నిర్ణయం ప్రజల చేతుల్లో ఉంటుందని, మోదీ సర్కార్ ఎన్నో హామీలు ఇచ్చి వాటిని నెరవేర్చలేకపోయిందని విమర్శించారు. చంద్రయాన్ 3 సక్సెస్‌నీ ప్రస్తావించారు అశోక్ గహ్లోట్. ఈ మిషన్ సక్సెస్‌లో జవహర్ లాల్ నెహ్రూ, ఇందిరా గాంధీ కంట్రిబ్యూషన్ కూడా ఉందని అన్నారు. విక్రమ్ సారాభాయ్ సలహా ప్రకారమే నెహ్రూ ఇస్రోని ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. ఇందిరా గాంధీ హయాంలో ఇస్రో ఎంతో అభివృద్ధి చెందిందని తేల్చి చెప్పారు.

### అమేఠీ నుంచి పోటీ.?

రాహుల్ గాంధీ లోక్‌సభ ఎన్నికల్లో యూపీలోని అమేఠి నుంచి పోటీ చేస్తారని యూపీ కాంగ్రెస్ ప్రెసిడెంట్ అజయ్ రాయ్ వెల్లడించారు. మీడియా అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ అమేఠి నుంచి పోటీ చేస్తారని తెలిపారు. కేంద్రమంత్రి స్మృతి ఇరానీది ఇదే నియోజకవర్గం. ఇక్కడే పోటీ చేసి గెలవాలనే పట్టుదలతో ఉన్నారు అజయ్ రాయ్ అన్నారు. కాంగ్రెస్‌కి కంచుకోట అయిన అమేఠీలో రాహుల్ గాంధీ గత ఎన్నికల్లో ఓడిపోయారు. ప్రత్యర్థి స్మృతి ఇరానీ విజయం సాధించారు. అప్పటికే మునిగిపోతున్న కాంగ్రెస్‌కి ఇలాంటి కంచుకోటలోనూ ఓడిపోవడం చాలా ఇబ్బంది పెట్టింది. పైగా 2019 ఎన్నికల సమయంలో రాహుల్ గాంధీ కాంగ్రెస్ ప్రెసిడెంట్‌గా ఉన్నారు. 2019లో రాహుల్ ఓడిపోయేంత వరకూ కాంగ్రెస్ ఇక్కడ వరుసగా గెలుస్తూ వచ్చింది. తొలిసారి ఇక్కడ 1967లో ఎన్నికలు జరిగాయి. గాంధీలకు ఇది అచ్చొచ్చిన నియోజకవర్గం. సంజయ్ గాంధీ, రాజీవ్ గాంధీ ఇక్కడే గెలిచారు. ఆ తరవాత సోనియా గాంధీ కూడా ఇక్కడే విజయం సాధించారు. 2004 నుంచి 2019 వరకూ రాహుల్ గాంధీ ఈ నియోజకవర్గంలో గెలుస్తూ వచ్చారు. అందుకే ఇక్కడ గెలవడాన్ని ప్రతిష్ఠాత్మకంగా భావిస్తోంది కాంగ్రెస్.

## విజన్ ఉన్న నాయకుడు ముఖ్యమంత్రి కేసీఆర్

**- మంత్రి జగదీష్‌రెడ్డి**




సూర్యాపేట : ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు విజన్ ఉన్న నాయకుడని , ఏ ప్రభుత్వ పథకమైనా మానవీయ కోణంలో ఆలోచించి అమలు చేస్తారని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జగదీష్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం సూర్యాపేట పట్టణంలోని ఇంటిగ్రేటెడ్ వెజ్ అండ్ నాన్ వెజ్ మార్కెట్లో జరిగిన కుట్టు మిషన్ల పంపిణీలో ఆయన మాట్లాడారు.రాష్ట్రం ఏర్పాటుతో తెలంగాణ ప్రజల కష్టాలు దూరమవుతాయన్న ఉద్దేశ్యంతో కేసీఆర్ ప్రాణాలకు ఎదురొడ్డి రాష్ట్రాన్ని సాధించారని అన్నారు. సంక్షేమ, అభివృద్ధి పథకాల అమలులో తెలంగాణ మొదటి స్థానంలో ఉందని వివరించారు. గత ప్రభుత్వాల పాలనలో సాగునీరు అందక పంటలు పండేవి కాదని, నేడు ప్రాజెక్టులు కట్టి రైతులకు సాగునీటిని అందివ్వడం వల్ల రాష్ట్రం సస్యశ్యామలంగా మారుతుందని వెల్లడించారు. తెలంగాణ ఎవరి పాలనలో అభివృద్ధి చెందిందో ప్రజలు గమనించాలని కోరారు. ఒక్క నల్గొండ జిల్లాలోనే 40 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం పండుతుందని మంత్రి పేర్కొన్నారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు మెరుగుపడి ప్రజలంతా సంతోషంగా బ్రతుకుతున్నారని తెలిపారు. టైలర్స్ వృత్తిదారుల సంఘ భవనం కోసం స్థల కేటాయింపునకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీ బడుగు లింగయ్య యాదవ్, మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ శ్రీనివాస్, గ్రంథాలయ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ పుట్టా కిషోర్, టైలర్ సంఘం నాయకులు నగేశ్ పాల్గొన్నారు.

## ఒసామా బిన్ లాడెన్‌ను హతమార్చిన అమెరికా మాజీ నేవీ సీల్ అరెస్ట్



వాషింగ్టన్: అల్ ఖైదా చీఫ్ ఒసామా బిన్ లాడెన్ (%ూాయిఖ్మి దీఱఅ ూఱుaవఅ%)ను హతమార్చినట్లు చెప్పుకున్న అమెరికా మాజీ నేవీ సీల్ రాబర్ట్ ఓనీల్‌ను ఒక కేసులో పోలీసులు అరెస్ట్ చేశారు. టెక్సాస్‌లో గత వారం ఒక వ్యక్తిపై ఆయన దాడి చేయడంతో అతడు తీవ్రంగా గాయపడ్డాడు. ఈ నేపథ్యంలో గత బుధవారం ఫ్రిస్కోలో కేసు నమోదు కావడంతో రాబర్ట్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. అయితే 3,500 డాలర్ల బాండ్‌తో అదే రోజున ఆయనను విడుదల చేశారు. అమెరికాకు చెందిన పలు మీడియా సంస్థలు ఈ విషయాన్ని వెల్లడించాయి. 2016లో కూడా నీల్‌పై డ్రంకన్ డ్రైవ్ కేసు నమోదు కాగా, దాని నుంచి ఆయన బయటపడినట్లు పేర్కొన్నాయి. కాగా, 2001 సెప్టెంబర్ 11న వరల్డ్ ట్రేడ్ సెంటర్‌పై జరిగిన దాడికి సూత్రధారి అయిన అల్ ఖైదా చీఫ్ ఒసామా బిన్ లాడెన్‌ను అమెరికా నేవీ సీల్స్ మట్టుబెట్టిన సంగతి తెలిసిందే. 2011లో పాకిస్థాన్‌లోని రహస్య ప్రాంతంలో దాక్కున బిన్ లాడెన్ స్థావరంపై దాడి చేసి అతడ్ని హతమార్చాయి. అయితే లాడెన్‌పై స్వయంగానే తాను కాల్పులు జరిపి చంపినట్లు ఆ ఆపరేషన్‌లో పాల్గొన్న అమెరికా మాజీ నేవీ సీల్ రాబర్ట్ ఓనీల్ వెల్లడించారు. 2017లో 'ది ఆపరేటర్' అనే పుస్తకంలో ఈ విషయాన్ని పేర్కొన్నారు. అమెరికా ప్రభుత్వం ఈ విషయాన్ని ధృవీకరించలేదు. అలాగే దీనిని ఖండించలేదు.

## ప్లాట్ ఇప్పిస్తానని చెప్పి మహిళపై అత్యాచారం.. రాజస్థాన్‌లో బీజేపీ నేతపై కేసు నమోదు



జోధ్‌పూర్: మాయ మాటలు నమ్మి వచ్చిన ఓ మహిళను ఓ బీజేపీ నేత వంచించాడు. ఆమె అవసరాన్ని అవకాశంగా తీసుకుని అత్యాచారానికి పాల్పడ్డాడు. అంతటితో ఆగక అతని స్నేహితుడితో కూడా ఆమెపై అత్యాచారం చేయించాడు. జోధ్‌పూర్ జిల్లాలోని పాలి పోలీస్‌స్టేషన్ పరిధిలో ఈ ఘటన చోటుచేసుకుంది. బాధితురాలి ఫిర్యాదు మేరకు పోలీసులు ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.వివరాల్లోకి వెళ్తే.. పాలీ ఏరియాకు చెందిన స్థానిక బీజేపీ నేత మోహన్‌లాల్ జాట్.. ఓ రెసిడెన్షియల్ ప్రాజెక్టులో ప్లాట్ ఇప్పిస్తానని మభ్యపెట్టి బాధిత మహిళను తన కార్యాలయానికి పిలిపించుకున్నాడు. అక్కడికి వెళ్లిన మహిళపై అతడు అత్యాచారానికి పాల్పడ్డాడు. మహేశ్ చందక్ అనే అతని స్నేహితుడితో కూడా ఆమె అత్యచారం చేయించాడు. బాధితురాలిపై జరిగిన అఘాయిత్యానికి మోహన్ లాల్ జాట్‌కు సంబంధించిన మరో ఇద్దరు మహిళలు కూడా సహకరించడం గమనార్హం. బాధితురాలిని రేప్ చేయడమేగాక, ఆమె కుమార్తెను కూడా నిందితులు లైంగికంగా వేధించారు. దాంతో బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేసింది. దాంతో పోలీసులు మోహన్‌లాల్ జాట్‌పైన, అతని స్నేహితుడు మహేశ్ చందక్‌పైన, సహకరించిన ఇద్దరు మహిళలపైన కేసు నమోదు చేశారు. తదుపరి దర్యాప్తు కొనసాగుతుందని చెప్పారు.

## ప్రియుడికి వ్యతిరేకంగా సాక్ష్యం చెప్పేందుకు నిరాకరణ.. కూతురిని చంపేసిన తల్లిదండ్రులు



ఓ యువతి తన ప్రియుడికి వ్యతిరేకంగా సాక్ష్యం చెప్పేందుకు నిరాకరించిందని ఆమెను తల్లిదండ్రులు దారుణంగా హత్య చేశారు. ఈ ఘటన ఉత్తరప్రదేశ్‌లోని ముజఫర్‌నగర్‌లో వెలుగు చూసింది. వివరాల్లోకి వెళ్తే.. ముజఫర్‌నగర్‌కు చెందిన ఓ 19 ఏండ్ల యువతి గతేడాది అక్టోబర్ నెలలో తన ప్రియుడితో కలిసి బయటకు వెళ్లిపోయింది. అనంతరం ఇద్దరు పెళ్లి చేసుకున్నారు. అదే ఏడాది డిసెంబర్‌లో ఆ జంట ఆచూకీ లభించింది. దీంతో యువతి తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు.. యువకుడిని అరెస్టు చేసి జైలుకు తరలించారు. కాగా యువతి 8 నెలల గర్భిణి. ఈ కేసులో యువతి వాంగ్మూలాన్ని శనివారం కోర్టులో నమోదు చేయాల్సి ఉండే. కానీ ఆమె కోర్టుకు హాజరు కాలేదు. దీంతో పోలీసులు ఆరా తీయగా.. ఆ యువతిని తల్లిదండ్రులే హత్య చేసి కాలువలో పడేసినట్లు తేలింది. ఎందుకంటే.. ప్రియుడికి వ్యతిరేకంగా సాక్ష్యం చెప్పేందుకు నిరాకరించిందనే కారణంగానే కూతురిని చంపినట్లు తల్లిదండ్రులు అంగీకరించారు. ఈ ఘటనలో తల్లిదండ్రులు ఇద్దరిని అరెస్టు చేసి జైలుకు తరలించారు. యువతి ప్రియుడు కూడా ప్రస్తుతం జైల్లోనే ఉన్నాడు.



# బేబి హీరోయిన్ వైష్ణవి చైతన్యకు క్రేజీ ఆఫర్లు..!

హృదయ కాలేయం ఫేం సాయిరాజేశ్ దర్శకత్వం వహించిన చిత్రం బేబి ఈ చిత్రంలో టైటిల్ రోల్‌లో మెరిసి సూపర్ క్రేజ్ సంపాదించింది విజయవాడ సుందరి వైష్ణవి చైతన్య బేబి ప్రాజెక్ట్‌లో తన పాత్రలో జీవించేసి.. మెగాస్టార్ చిరంజీవి లాంటి లెజెండరీ యాక్టరే స్వయంగా తనను సహజనటి జయసుధతో పోల్చే స్థాయికి చేరుకొని.. టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా నిలిచింది.బేబి వైష్ణవి చైతన్య కెరీర్‌ను మలుపు తిప్పిందనడంలో ఎలాంటి సందేహం లేదు. బేబి సినిమాతో అగ్రదర్శక నిర్మాతల దృష్టిని ఆకర్షించిన ఈ భామ ఖాతాలో బ్యాక్ టు బ్యాక్ ఆఫర్లు వచ్చి చేరాయన్న వార్త ఒకటి ఇండస్ట్రీ సర్కిల్‌లో రౌండప్ చేస్తోంది. తాజా టాక్ ప్రకారం వైష్ణవి చైతన్య మూడు సినిమాలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందన్న వార్త ఒకటి ఫిలింనగర్ సర్కిల్‌లో చక్కర్లు కొడుతోంది. ఈ మూడు సినిమాలు యువ హీరోలతో చేయనుండగా.. ప్రస్తుతం చర్చల దశలో ఉన్నాయని, దీనిపై అధికారిక ప్రకటన రావడమే ఆలస్యమని టాక్ నడుస్తోంది. బేబి ప్రస్తుతం ఆహాలో స్ట్రీమింగ్ అవుతోంది. వైష్ణవి చైతన్య మరి నెక్ట్స్ ఎలాంటి కథలతో ప్రేక్షకుల ముందుకొస్తుందనేది చూడాలంటున్నారు మూవీ లవర్స్.

## హార్రర్ బ్యాక్‌డ్రాప్‌లో కళ్యాణ్ రామ్ కొత్త సినిమా?



రిజల్ట్ సంగతి పక్కన పెట్టేస్తే.. కళ్యాణ్ రామ్ ఎప్పుడూ వినూత్న కథలకు పెద్ద పీట వేస్తుంటాడు. ప్రేక్షకులకు ఎప్పటికప్పుడేదు సరికొత్త థియేటర్ ఎక్స్‌పీరియెన్స్ ఇచ్చేందుకు తాపత్రపడుతుంటాడు. ఈ క్రమంలోనే డిఫెరెంట్ సినిమా చేస్తూ తనకంటూ ఓ యూనిక్ క్రియేట్ చేసుకున్నాడు. ఇక ఎన్నో ఏళ్ల తర్వాత బింబిసారతో మాసివ్ కంబ్యాక్ ఇచ్చిన కళ్యాణ్‌రామ్ అదే ఊపును అమిగోస్‌తో కంటిన్యూ చేయలేకపోయాడు. కమర్షియల్‌గా ఈ సినిమా పెద్దగా ఆడకపోయినా.. కళ్యాణ్ రామ్ స్క్రిప్ట్ సెలక్షన్‌ను, ఆయన నటనకు మంచి మార్కులు పడ్డాయి. ప్రస్తుతం ఈ నటుడు డెవిల్ అనే పాన్ ఇండియా సినిమా చేస్తున్నాడు. ఇప్పటికే రిలీజైన గ్లింప్స్ ఓ రేంజ్‌లో ఆకట్టుకుంది.ఇక ఇదిలా ఉంటే ఈ సినిమా తర్వాత కళ్యాణ్ రామ్ ఓ హార్రర్ కాన్సెప్ట్ సినిమా చేయబోతున్నాడట. ఇప్పటికే కథా చర్చలు కూడా ముగిసాయట. ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ పనులు జరుపుకుంటున్న ఈ సినిమా త్వరలోనే పట్టాలెక్కనుంది. ఇక ఈ సినిమాలో హార్రర్‌ను మాములుగా చూపించరని ఇన్‌సైడ్ టాక్. సినిమా చూస్తున్నంత సేపే వణికి పోతామని, భయం కట్టలు తెంచుకోని వస్తుందని సమాచారం. ఇక ఈ సినిమా దర్శకుడు, నటీనటులు ఎవరన్నది ఇంకా క్లారిటీ రాలేదు. ఇక అమిగోస్‌తో దెబ్బ కొట్టించుకున్న కళ్యాణ్‌రామ్ డెవిల్‌తో ఎట్టి పరిస్థుతుల్లో కంబ్యాక్ ఇవ్వాలని చూస్తున్నాడు. నవీన్ మేదారం దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాలో సంయుక్త మీనన్ హీరోయిన్‌గా నటిస్తుంది. ఈ సినిమాలో కళ్యాణ్ రామ్ బ్రిటీష్ సీక్రెట్ ఏజెంట్‌లా కనిపించబోతున్నాడు. నవంబర్ 24న రిలీజ్ కాబోతున్న ఈ సినిమాను అభిషేక్ అగర్వాల్ నిర్మిస్తున్నాడు.

# విజయ్ ఫ్యాన్స్‌కు బిగ్ అప్‌డేట్



యూకేలో బుకింగ్స్ అప్పటినుంచే కోలీవుడ్ స్టార్ హీరో దళపతి విజయ్ టైటిల్ రోల్‌లో నటిస్తున్న చిత్రం లియో . లోకేశ్ కనగరాజ్ దర్శకత్వం వహిస్తున్నాడు. యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా వస్తోన్న లియో నుంచి లాంఛ్ చేసిన ఫస్ట్ లుక్, టైటిల్ ప్రోమో గ్లింప్స్ వీడియోతోపాటు నా రెడీ సాంగ్ ఇప్పటికే నెట్టింట వైరల్ అవుతున్నాయి. తాజాగా ఈ చిత్రం నుంచి ఓ క్రేజీ న్యూస్ బయటకు వచ్చింది. ఈ సినిమాను యూకేలో అదిరిపోయే రేంజ్‌లో విడుదల చేయడానికి మేకర్స్ ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం. ఇందులో భాగంగా.. ఈ మూవీ టికెట్ బుకింగ్స్‌ను నెల రోజుల ముందుగానే సెప్టెంబర్ 7 నుంచి ఓపెన్ చేయబోతున్నట్లు మేకర్స్ సోషల్ మీడియాలో తెలిపారు. ఇక లియో చిత్రంలో బాలీవుడ్ నటుడు సంజయ్‌దత్ ప్రియా ఆనంద్, మలయాళ నటి శాంతి మాయాదేవి, మన్సూర్ అలీఖాన్, గౌతమ్ వాసు దేవ్‌మీనన్, మిస్కిన్, మాథ్యూ థామస్, సాండీ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. సంజయ్ దత్ ఆంటోనీ దాస్ గ్లింప్స్ కూడా ఇప్పటికే నెట్టింటిని షేక్ చేస్తోంది.యాక్షన్ జోనర్‌లో వస్తోన్న ఈ చిత్రం అక్టోబర్ 19న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. సెవెన్ స్క్రీన్ స్టూడియోపై నిర్మిస్తున్న ఈ చిత్రానికి ఈ చిత్రానికి అనిరుధ్ రవిచందర్ మ్యూజిక్ డైరెక్టర్. లోకేశ్ కనగరాజ్, రత్నకుమార్, ధీరజ్ వైడీ ఈ మూవీకి డైలాగ్స్ అందిస్తున్నారు. మాస్టర్ తర్వాత విజయ్, లోకేశ్ కనగరాజ్ కాంబోలో వస్తున్న రెండో సినిమా కావడంతో లియోపై అంచనాలు భారీగానే ఉన్నాయి.

# రామ్‌చరణ్ కొత్త సినిమాలో ఉత్తరాంధ్ర యాస..

**బుచ్చిబాబు ఈ సారి గట్టిగానే ప్లాన్ చేస్తున్నట్టున్నాడు..!**



గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ బ్యాక్ టు బ్యాక్ పాన్ ఇండియా ప్రాజెక్ట్‌లలో బిజీగా ఉన్నాడు. ఓ వైపు గేమ్ చేంజర్ కోసం డేట్స్ కేటాయిస్తూనే మరోవైపు బుచ్చి బాబు సినిమా ప్రీ ప్రొడక్షన్ పనులలో ఇన్వాల్వ్ అవుతున్నాడు. ఆర్ఆర్ఆర్ తెచ్చిపెట్టిన క్రేజ్‌ను చెక్కు చెదరకుండా కాపాడుకోవాలని విశ్వ ప్రయత్నాలు చేస్తున్నాడు. ఎంత లేటైనా గేమ్ చేంజర్ పూర్తయ్యాకే కొత్త సినిమా షూటింగ్‌లో అడుపెట్టాలని నిర్ణయించుకున్నట్లు ఇన్‌సైడ్ టాక్. ఇక ఆ సినిమా పూర్తయ్యేలోపు ఆర్‌సీ16 ప్రీ ప్రొడక్షన్ పనులు పూర్తి చేయాలని చరణ్ ప్లాన్ చేస్తున్నాడట. ఇప్పటికే కథా చర్చలు పూర్తవగా.. ప్రస్తుతం నటీనటులను ఎంపిక చేసే పనిలో పడ్డారు. ఇక ఇదిలా ఉంటే ఈ సినిమాకు సంబంధించిన ఓ వార్త నెట్టింట తెగ వైరల్ అవుతుంది. ఈ సినిమాలో రామ్ చరణ్ ఉత్తరాంధ్ర మాండలీకంలో డైలాగులు చెప్పబోతున్నాడట. దాని కోసం బుచ్చి బాబు లోకల్ రైటర్ సహాయం తీసుకుంటున్నాడట. లోకల్ రైటర్ ఇచ్చిన సలహాల మేరకు డైలాగ్స్‌ను రాస్తున్నాడట. ఇక ఉప్పెనతో నేషనల్ అవార్డు గెలుచుకున్న బుచ్చి బాబుపై మరింత ఒత్తిడి పెరిగింది. విలేజ్ రూరల్ బ్యాక్‌గ్రాప్‌లో తెరకెక్కుతున్న ఈ సినిమా స్పోర్ట్స్ నేపథ్యంలో సాగనుందట. ఈ సినిమాను మైత్రీ సంస్థ అత్యంత భారీ బడ్జెట్‌తో నిర్మించబోతుంది. ఇక చరణ్ ముందుగా గేమ్ చేంజర్ తర్వాత యూవీ క్రియేషన్స్ బ్యానర్‌లో గౌతమ్ తిన్ననూరితో ఓ సినిమా చేయాల్సి ఉంది. కానీ పలు కారణాల వల్ల ఆ ప్రాజెక్ట్ క్యాన్సిల్ అయిపోయింది.

# మెరిసే తారలదే రూపం.. నీ రూపం అపురూపం



బిగ్‌బాస్ షోతో సూపర్ క్రేజ్ సంపాదించిన అతికొద్ది మంది భామల్లో టాప్‌లో ఉంటుంది దివి వైద్య . సిల్వర్ స్క్రీన్ అయినా, సోషల్ మీడియా అయినా కండ్లతో మాయ చేస్తూ.. కనువిందు చేస్తుంటుంది. మోడల్‌గా కెరీర్ మొదలుపెట్టిన ఈ హైదరాబాదీ ముద్దుగుమ్మ నెట్టింట చాలా చురుకుగా ఉంటుందని తెలిసిందే. ఎప్పటికప్పుడు కొత్త కొత్త ఫొటోలను షేర్ చేస్తూ.. నెటిజన్లకు కంటి మీద కునుకు లేకుండా చేస్తుంటుంది.ఈ బ్యూటీ తాజాగా.. మెరిసే తారలదే రూపం.. విరిసే పూవులదే రూపం.. మనసున కొలువై మమతల నెలవై.. వెలసిన దేవిది ఈ రూపం..నా కన్నులు చూడని రూపం. గుడిలో దేవత ప్రతిరూపం.. నీ రూపం అపురూపం.. అంటూ సిరివెన్నెల రాసిన పాటను మరోసారి గుర్తుకు తెస్తోంది. ట్రెండీ దుస్తుల్లో మెరిసిపోతూ నెట్టింట సెగలు పుట్టించే దివి తాజాగా యూ టర్న్ తీసుకుంది. ఈ సారి పల్లెదనం ఉట్టి పడేలా విలేజ్ గాళ్‌గా మారిపోయింది. బంధాలై పెనవేయు వయసుకు అందాలే దాసోహమనగా.. అస్తమించే సూర్యుడితో రోజులు లెక్కపెట్టుకుంటూ..నీ రాకకై ఎదురుచూస్తూ..నే నీకోసం చేస్తున్న నిరీక్షణ.. అంటూ దివి పోస్ట్ చేసిన ఫొటోలు.. దివి నుంచి భువికి తారక దిగొచ్చిందా అన్నట్టుగా కనిపిస్తూ నెట్టింట ట్రెండింగ్ అవుతున్నాయి.

2019లో మహర్షి సినిమాలో క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా మెరిసిన దివి.. ఆ తర్వాత మెగాస్టార్ చిరంజీవి నటించిన గాడ్‌ఫాదర్‌లో కీలక పాత్రలో మెరిసింది.

## ఇస్రో మహిళా శాస్త్రవేత్తలను అభినందించిన కంగనా రనౌత్



ఇస్రో చేపట్టిన చంద్రయాన్-3 విజయవంతమైంది. గతంలో ఏ దేశంలో చేపట్టని విధంగా చంద్రుడి దక్షిణ ధ్రువంపై ల్యాండర్ మాడ్యూల్‌ను సాఫ్ట్ ల్యాండిం చేసి.. చారిత్రాత్మక విజయాన్ని సాధించి.. భారతీయులంతా గర్వపడేలా చేసింది. అయితే, చంద్రయాన్-3 మిషన్ విజయవంతం కావడంలో మహిళా శాస్త్రవేత్తలు సైతం తమవంతు సహకారం అందించారు. ఈ క్రమంలో మహిళా శాస్త్రవేత్తలు బాలీవుడ్ ఫైర్ బ్రాండ్ కంగనా రనౌత్ వారిని కొనియాడింది. మహిళా శాస్త్రవేత్తలు సాదాసీదా జీవనం, ఉన్నతమైన ఆలోచనలకు ప్రతిరూమని పేర్కొన్నారు.'భారతదేశంలోని ప్రముఖ శాస్త్రవేత్తలలో బొట్టు బిళ్ల, తిలకం, మంగళ సూత్రం ధరించిన వాళ్లు చాలా మంది ఉన్నారు. వారి నిరాడంబర జీవితాలకు, అత్యున్నతమైన ఆలోచనలకు ఆ బొట్టు బిళ్ల, తిలకం, మంగళసూత్రం గుర్తులు నిదర్శనం. అదే అసలైన భారతీయత లక్షణం' అంటూ కంగనా ఇన్‌స్టాగ్రామ్‌లో రీల్ పోస్ట్ చేసింది. ఇదిలా ఉండగా.. కంగనా రనౌత్ ప్రస్తుతం వరుస చిత్రాలతో బిజీగా ఉన్నది. ప్రస్తుతం చంద్రముఖి-2 చిత్రంలో నటిస్తున్నది. ఈ చిత్రంలో రాఘవ లారెన్స్ కీలక పాత్ర పోషిస్తున్నారు. రజనీకాంత్, జ్యోతిక, ప్రభు తదితర నటీనటులు నటించిన బ్లాక్‌బాస్టర్ మూవీ చంద్రముఖి చిత్రానికి ఇది సీక్వెల్. ఈ చిత్రం గణేశ్ చతుర్థి సందర్భంగా సెప్టెంబర్ 15న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదలకానున్నది. అలాదే సమయంలో కంగనా రనౌత్ స్వీయ దర్శకత్వంలో 'ఎమర్జెన్సీ' చిత్రంలో నటిస్తున్నది. అనుపమ్ ఖేర్, సతీష్ కౌశిక్, మిలింద్ సోమన్ కీలక పాత్రల్లో నటిస్తున్న ఈ చిత్రంలో కంగనా భారత మాజీ ప్రధాని ఇందిరా గాంధీ పాత్రలో కనిపించనుంది. మణికర్ణిక ఫిల్మ్స్ బ్యానర్‌లో 'ఎమర్జెన్సీ' చిత్రానికి దర్శకత్వం వహించడంతో పాటు స్వయంగా కంగనా నిర్మించింది. ఈ సినిమా నవంబర్ 24న విడుదల కానుంది.

## ఫ్యామిలీతో కలిసి నయనతార ఓనమ్ సెలబ్రేషన్స్..



చిత్ర పరిశ్రమలో ఉన్న రొమాంటిక్ కపుల్స్‌లో లేడీ సూపర్ స్టార్ నయనతార , దర్శకుడు విఘ్నేశ్ శివన్ జంట ఒకటి. సుమారు ఏడేండ్లపాటు ప్రేమించుకున్న వీరు పెద్దల అంగీకారంతో గతేడాది జూన్‌లో వివాహబంధంతో ఒక్కటయ్యారు. పెళ్లయిన నాలుగు నెలలకే సరోగసి ద్వారా కవల పిల్లలకు తల్లిదండ్రులుగా మారినట్లు ప్రకటించారు.ఇదిలా ఉంటే తాజాగా ఈ జంట ఓనమ్ పండుగ సంబరాల్లో తేలిపోతోంది. మలయాళం వాళ్లకి అతిపెద్ద పండుగ ఓనమ్. ఈ సందర్భంగా.. విఘ్నేశ్, నయన్ తమ ఇద్దరూ కవల పిల్లలతో ఓనమ్ సెలబ్రేట్ చేసుకున్నారు. అరటి ఆకుల్లో భోజనం చేస్తున్న ఫొటోలను సోషల్ మీడియాలో పంచుకున్నారు. కాగా ప్రస్తుతం ఈ ఫొటోలు వైరల్ అవుతున్నాయి.

## కల్వకుంట్ల కుటుంబం కోసమే

# బీఆర్ఎస్ పార్టీ పనిచేస్తుంది



**ఖమ్మం (ప్రశ్న న్యూస్):** కేంద్రమంత్రి, తెలంగాణ బీజేపీ చీఫ్ కిషన్ రెడ్డి ఖమ్మంలో నిర్వహించిన రైతు గోస-బీజేపీ భరోసా సభకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ, కేసీఆర్ పాలనలో వ్యవసాయం దండగగా మారిందని అన్నారు. రాష్ట్రంలో 75 శాతం కౌలు రైతులు ఆత్మహత్య చేసుకున్నారని వెల్లడించారు. కేసీఆర్ పాలనలో కల్తీ విత్తనాల పెరిగాయని కిషన్ రెడ్డి ఆరోపించారు. కోటి ఎకరాలకు సాగునీరు ఇస్తామన్న కేసీఆర్ హామీ ఏమైందని నిలదీశారు. రైతులకు ఉచిత ఎరువులు ఎందుకు ఇవ్వడంలేదని ప్రశ్నించారు. రుణమాఫీ పేరుతో రైతులను బీఆర్ఎస్ ప్రభుత్వం మోసం చేసిందని అన్నారు. తూతూ మంత్రంగా రుణమాఫీలు చేస్తున్నారని కిషన్ రెడ్డి మండిపడ్డారు. కేసీఆర్ పాలనలో వ్యవసాయం నిర్వీర్యం అయిందని, కేసీఆర్ ప్రభుత్వం వ్యవసాయ సబ్సిడీలు ఇవ్వడంలేదని తెలిపారు. పావలా వడ్డీతో వ్యవసాయ రుణాలు ఇవ్వడంలేదని, పంట బీమా అమలు చేయడంలేదని ఆరోపించారు. వరి వేయొద్దని కేసీఆర్ ప్రభుత్వమే చెబుతోందనిన కిషన్ రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ పార్టీ ఓ కుటుంబ పార్టీ అని విమర్శించారు. కల్వకుంట్ల కుటుంబం కోసమే బీఆర్ఎస్ పనిచేస్తుందని పేర్కొన్నారు. కేసీఆర్ కు, బీఆర్ఎస్ కు ఓటేస్తే మజ్లిస్ కు ఓటేసినట్టేనని కిషన్ రెడ్డి వ్యాఖ్యానించారు. అమిత్ షా నేతృత్వంలో తెలంగాణ విమోచన దినోత్సవాన్ని జరుపుకున్నామని వెల్లడించారు. ఇప్పుడు రైతులకు భరోసా ఇవ్వాలని బీజేపీ నిర్ణయించిందని, రైతులకు మద్దతు పలికేందుకు అమిత్ షా వచ్చారని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో బీజేపీని గెలిపించాలని కిషన్ రెడ్డి పిలుపునిచ్చారు.

## తుమ్మలను బీజేపీలోకి ఆహ్వానిస్తాం



**ఖమ్మం (ప్రశ్న న్యూస్) :** బీఆర్ఎస్ నుంచి పాలేరు టికెట్ రాకపోవడంతో తుమ్మల నాగేశ్వరరావు తీవ్ర అసంతృప్తిలో ఉన్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేస్తానని ప్రకటించిన ఆయన.. ఏ పార్టీలో చేరుతారనేది ఇంకా స్పష్టం చేయలేదు. కాంగ్రెస్‌లో చేరాలని అనుచరులు ఒత్తిడి చేస్తున్నారు. ఈ నేపథ్యంలో హుజూరాబాద్ ఎమ్మెల్యే, బీజేపీ ఎన్నికల చేరికల కమిటీ ఛైర్మన్ ఈటల రాజేందర్ కీలక వ్యాఖ్యలు చేశారు. తుమ్మల నాగేశ్వరరావును బీజేపీలోకి ఆహ్వానిస్తామని ఈటల చెప్పారు. ఈ విషయంలో ఆయన్ను కలిసి చర్చిస్తామని వెల్లడించారు. తుమ్మలను బీఆర్ఎస్‌లో అవసరానికి వాడుకుని వదిలేశారని ఆరోపించారు. ఆయన్ను తమ పార్టీలోకి తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తామని చెప్పుకొచ్చారు. తెలంగాణలో రైతాంగం కష్టాల్లో ఉందని ఈటల అన్నారు. రాష్ట్ర రైతులకు బీజేపీ అండగా ఉంటుందని చెప్పారు. ఈ రోజు ఖమ్మంలో జరగబోయే బహిరంగ సభలో రైతు డిక్లరేషన్‌ను కేంద్ర హోం మంత్రి అమిత్ షా ప్రకటిస్తారని వెల్లడించారు. ఈ సభ ద్వారా బీజేపీ వైఖరిని స్పష్టం చేస్తామని తెలిపారు. రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రావడం తథ్యమని ధీమా వ్యక్తం చేశారు.

## నిబంధనలకు విరుద్ధంగా

# అక్రమ నిర్మాణాలు

### - పైకేమో నీతులు, లోపల అవినీతి పనులు



**శేరిలింగంపల్లి(ప్రశ్న న్యూస్)** దీపం ఉన్నప్పుడే ఇల్లు చక్కబెట్టుకోవాలి అన్న సామెతను అక్రమ నిర్మాణదారులు చక్కగా ఉపయోగించుకుంటున్నారు. అవినీతి అధికారులున్నప్పుడే తమ అవినీతి మేడలు పూర్తి చేసుకుంటున్నారు. వీటిని నియంత్రించాల్సిన అధికారులు ఫ్లోర్ కో రేటు తీసుకొని వాటాల రూపంలో పంచుకుంటున్నారు. మమ్మల్ని ఎవరు ఏమి పీకలేరు అంటూ ఇటు అక్రమ నిర్మాణధారులు, అటు అవినీతి అధికారులు
మిలాఖత్ అయి ప్రభుత్వ నికి రావలసిన కోట్ల రూపాయల సొమ్మును వెనుకేస ుకుంటు న్నారు. అంతా మా ఇష్టం అంటున్న టౌన్ ప్లానింగ్ అధికారాలు శేరిలింగంపల్లి సర్కిల్ పరిధిలోని లింగంపల్లి, కొండాపూర్, గచ్చిబౌలి డివిజన్ లతో పాటు, భారతి నగర్ డివిజన్




లోని ఎం ఐ జి కాలనిలో వందలకొద్ది అక్రమ నిర్మాణాలు జరుగుతుంటే అందులో ఒక్కటి కూడా వదల కుండా అధికారులు తలా పాపం తిలా కొంచెం అన్న చందంగా కింది స్థాయి నుండి ఉన్నత స్థాయి అధికారుల దాకా వాటాలు పంచుకుంటున్నారని, అందరి పేరు చెప్పి చైన్ మెన్ లు తీసుకెళు_న్నారని సదరు ని ర్మా ణా దా ర ు లు చెప్తున్నారు.






### తమ చేతికి మట్టి అంటకుంట జాగ్రత్తలు..

ఎవరైనా చిన్న చిన్న నిర్మాణాలు చేపట్టుకునే వారు అధికారులను వేడుకొని తమను కనికరించాలని వేడుకున్నే కాదు, కూడదు అంటూ చైన్ మెన్ లను పంపి వారిని మీ నిర్మాణాలను కులాగోడతామంటూ భయబ్రాంతులకు గురిచేసి, వారికీ రావాల్సింది తీసుకొని నిర్మాణాదారులకు అండగా నిలుస్తున్నారు.అవినీతి నిరోధక శాఖ అధికారులకు చిక్కకుండా జాగ్రత్త లు తీసుకుంటున్నారంటేనే వీరి నైపుణ్యం తెలుస్తుంది.ఏక చక్రాది పత్యం కాదు ఇక్కడ ఉమ్మడి దొమిడి. ఏ శాఖలో నైనా ఉన్నత అధికారులు చెప్పింది వినాలి. ఇక్కడ అలావుండదు. మధ్యస్తాయి అధికారి ఆదేశానుసారం కిందిస్తాయి అధికారి లక్ష్మి కటాక్షాన్ని ప్రసాధించి నారాయణ అనిపిస్తాడు. తమ మాట వినని వారికీ పక్కవారు పిర్యాదు చేశారు అంటూ నిర్మాణదారుణ్ణి ముప్పుతిప్పలు పెట్టి తమ పని కానిచ్చుకుంటారు. ఇక పెద్ద పెద్ద బిల్డర్ల వద్ద భారీగా ముడుపులు తీసుకొని అన్ని తామై వారి నిర్మాణాలు పూర్తయ్యేవరకు అండగా నిలబడతారు.

### నోటీసులతో కాలయాపన..

పిర్యాదులు ఎక్కువైతే నోటీసులు ఇచ్చాము, డిమాలేషన్ టీమ్ వారికీ రాశామని చెప్తారు. మా చేతుల్లో ఏమి లేదు అంటూ నీతి మాటలు చెప్తూ అవినీతి పనులతో కోట్లు గడిస్తున్నారనే ఆరోపణలున్నాయి.

### పత్తా లేని డిమాలేషన్ టీమ్..

అక్రమ నిర్మాణాలను నిరోధించడానికి, వాటిపై చర్యలు తీసుకోవడానికి న్యాక్ అనే పేరుతో ఒక ప్రత్యేక టీమ్ లను నియమించారు. కానీ అవి ఎక్కడా పనిచేయవు. ఎందు కంటే నారుపోసే వాడే నీరు పోస్తాడు కాబట్టి అన్నట్లు అనుమతులు ఇచ్చిన వారే అడ్డుగా నిలుస్తారనే భరోసా తో నిర్మాణాలు ఎంత విచ్చలవిడిగాఉన్నాఅటువైపు కన్నెత్తి చూడరు.

### అంతా ఒక్కరే..

నిర్మాణాలు చేపట్టే వారి విషయం లో టౌన్ ప్లానింగ్ విభాగం అధికారి కీలకం. కాబట్టి సర్కిల్ మొత్తం తన గుప్పిట్లో పెట్టుకొని ముగ్గురు చైన్ మెన్ లతో వ్యవహారం నడిపిస్తూ అందరికి వాటాలు పంపుతూ సమ న్యాయం చేస్తూ తనపైకి ఏ మచ్చ రాకుండా చూసుకుంటున్నారని సదరు సామాన్య నిర్మాణాదారు లు స్థానిక ప్రజలు తెలిపారు.

### అడిగింది ఇచ్చుకో అవినీతి మేడలు కట్టుకో..

ఈ మాటలు చెప్తుంది ఎవరో కాదు. కిందిస్తాయి సిబ్బంది మధ్యవర్తిత్వం వహిస్తున్న టిపిఎస్ ఇళ్ళుకట్టుకోవాలి ఎలా సార్ ఎవరైనా సామాన్యుడు వెళ్తే ఏమిలేదు ముందు పర్మిషన్ కు అప్లయ్ చేయు అని చెప్పి తాము అడిగింది ఇచ్చుకో నీ స్థోమతను బట్టి కట్టుకో మావాళ్లు ఆంటే ( చైన్ మెన్ లు ) మీకు అన్ని వివరిస్తారు వెళ్ళండి అని చెప్పి పంపుతారు. ఇక ఇక్కడనుండి ప్రాసెస్ మొదలవుంది. నిర్మాణదారుణ్ణి రకరకాలుగా బెదిరించి తమ దారికి తెచ్చుకొని వసూలుకు ఒప్పందం కుదుర్చుకొని పంపిస్తారు. వారిని కాదని ఎవరైనా పనులు మొదలు పెడితే ఇక వారి పని అంతే. ముందుకు కధల నివ్వరు. ఎం ఐ జి ఇంటి నెంబర్ 1571 లో 4 అంతస్థులు ఆ పై పెంట్ హౌస్ వేసినా అధికారుల దృష్టికి రాలేదంటారు. ఎక్కడో మూలన చిన్న 70,80 గజాల స్థలంలో పనిమొదలయిందంటే చాలు ఆగమేఘాల మీద వెళ్లి పిర్యాదులు వచ్చాయి, ఆఫీస్ కు వచ్చికలవండి అని సదరు నిర్మాణాదారుణ్ణి బెదిరిస్తారట.శ్రీరామ్ నగర్, ఏ, బి, సి బ్లాకులతో పాటు, రాఘవేంద్ర కాలనీ, రాజరాజేశ్వరి కాలనీ ల్లో అయితే అక్రమ నిర్మాణాలకు అంతే లేదు. ఇప్పటికైనా చర్యలు తీసుకుంటారో లేక దీన్ని ఆధారం చేసుకొని మరింత దండుకుంటారో చూడాలి అని సామాన్యులు పేర్కొంటున్నారు.

## ఏసీపీలు మారినప్పుడల్లా

# నోటీసులు జారీ చేస్తారా.?



- ఒక అక్రమ నిర్మాణానికి ఎన్ని నోటీసులు ఇస్తారు.?
- మాజీ ఏసీపీ శ్రీధర్ ప్రసాద్ రెండు నోటీసులు ఇచ్చారు.?
- ప్రస్తుత ఏసిపి గిరిరాజ్ నోటీసులు జారీ చేసాం అంటున్నారు.?
- ఒక ఏసీపి జారీ చేసిన నోటీసులను రెండో ఏసీపి పరిగణంలోకి తీసుకోరా.?
- జిహెచ్ఎంసి నిబంధనలు ఎవరు పట్టించుకోరా.? ఎవరికి నచ్చినట్లు వారే చేస్తారా.?
- ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ పంకజ అక్రమ నిర్మాణాలపై స్పందించరా.?


అక్రమ నిర్మాణాలపై మౌనమేల.?


కాసులు ఇస్తే ఎలాగైనా కట్టుకోవచ్చు



**నాచారం (ప్రశ్న న్యూస్)** కాప్రా సర్కిల్ పరిధిలో అక్రమ నిర్మాణాలకు అంతులేకుండా పోయింది. ఎవరికి అంతల్సింది వారికి అందితే చాలు ఇక అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవడమే కాదు కనీసం నోటీసులు కూడా జారీ చేయనంత అవినీతికి ఎదిగిపోయారు మన టౌన్ ప్లానింగ్ అధికారులు. నాచారం డివిజన్ పరిధిలోని కౌండిన్య నగర్ నందు పక్కింటి నెంబర్4-4-42/88పి, అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని గతంలో స్థానికులు ఫిర్యాదు చేసిన, పత్రికలో కథనాలు వచ్చినప్పుడు ఏసిపి శ్రీధర్ ప్రసాద్ రెండు నోటీసులు జారీ చేశాము కూల్చివేతలు చేస్తామని వివరణ ఇచ్చారు. అయితే ఏసీపీ ట్రాన్స్ఫర్ తర్వాత ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్న ఏసిపి గిరిరాజ్ దృష్టికి స్థానికులు తీసుకు వెళ్లడంతో ఏసీపి గిరిరాజ్ ప్రస్తుతం నోటీసులు జారీ చేశామని చెప్పడం విడ్డూరంగా మారింది. ఏసీపీలు మారినప్పుడల్ల కొత్తగా నోటీసులు జారీ చేస్తారా.? ఒక ఏసీపి ఇచ్చిన నోటీసులు కొత్తగా వచ్చిన ఎసిపికి వర్తించవా.? ఇతను కూడా కొత్తగా నోటీసులు ఇచ్చి కూల్చివేతలు చేస్తారా.? జిహెచ్ఎంసి నియమ నిబంధనలు ఇలానే ఉందా.? గత ఏసీపి శ్రీధర్ ప్రసాద్ ఒకవేళ నోటీసులు జారీ చేయకుంటే న్యాక్ ఇంజనీర్లు ఎందుకు నోటీసులు జారీ చేయలేదు అంటే కాప్రా సర్కిల్ పరిధిలో ఏసీపీ న్యాక్ ఇంజనీర్లు ఏకమై అక్రమ నిర్మాణాలు ప్రోత్సహించారా.? ఖచ్చితంగా నోటీసులు జారీ చేశాము సరైన సిబ్బంది లేకనే కూల్చివేతలు చేయలేదని న్యాక్ ఇంజనీర్లు, చైన్ మెన్ లు సైతం తెలుపుతున్న కొత్తగా వచ్చిన ఏసీపి గిరి రాజ్ అవగాహన లేక నోటీసులు ఇవ్వలేదని వివరణ ఇచ్చారా.? అధికారులు ఇలా ప్రజలను కన్ఫ్యూజ్ చేయడం ఏమిటని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. అక్రమ నిర్మాణాలకు అధికారులు రెండు నోటీసులు ఇచ్చి చర్యలు తీసుకోకుండా లంచాలు తీసుకొని మౌనం వహిస్తున్నారు. గత ఏసీపీ శ్రీధర్ ప్రసాద్ అదే చేశారన్న ఆరోపణలు ఉన్నాయి మరి ప్రస్తుత ఏసిపి అసలు నోటీసులు ఇవ్వలేదు అంటే మాజీ ఏసిపి శ్రీధర్ ప్రసాద్ అవినీతి అక్రమాలకు పాల్పడ్డాడా.? లేక కొత్తగా వచ్చిన ఏసిపి గిరి రాజ్ అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తున్నారా.? దీనిపై పూర్తిస్థాయి విజిలెన్స్ విచారణ చేపించాలని వాస్తవాలను బయటకు తెచ్చి ఏ ఏసిపి విధుల పట్ల నిర్లక్ష్యం చేశారో అతని సస్పెండ్ చేయాలని స్థానికులు కోరుతున్నారు.

అదేవిధంగా కాప్రా సర్కిల్ పరిధిలో అక్రమ నిర్మాణాలను కూల్చివేయకుండా లంచాలే పరమావధిగా అధికారులు డ్యూటీ చేయడం పై సర్వత్రా విమర్శలు వినిపిస్తున్నాయి. ఉన్నత అధికారుల నిర్లక్ష్యం వల్లనే ఇలా జరుగుతున్నయని స్థానికులు మండిపడుతున్నారు.

### జోనల్ కమిషనర్ నిర్లక్ష్యం..



ఎల్బీనగర్ జోనల్ పరిధిలో వేల సంఖ్యలో అక్రమ నిర్మాణాలు జరుగుతున్న పత్రికల్లో కథనాలు వచ్చిన జోనల్ కమిషనర్ పంకజ పట్టించుకోకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. ప్రతి సర్కిల్ నుండి కావలసిన వాటాలు రావడం వల్లే ఉన్నత అధికారులు అక్రమ నిర్మాణాలపై స్పందించడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. గతంలో కూడా అక్రమ నిర్మాణాలకు జోనల్ కమిషనర్ పంకజ ఎన్ఓసీలు జారీ చేశారన్న ఆరోపణలు ఉన్నాయి. కాప్రా సర్కిల్ పరిధిలో జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై జోనల్ కమిషనర్ కఠినంగా వ్యవహరించకపోవడంతో టౌన్ ప్లానింగ్ అధికారులకు కాసులపంట కురుస్తుంది. కాబట్టి ఎక్కడ చూసినా అక్రమ నిర్మాణాలు దర్శనమిస్తున్నాయని కూల్చివేతలు మాత్రం చేయకుండా అధికారులు మామూళ్లు తీసుకొని వదిలివేస్తున్నారని ఇది అంతా జోనల్ కమిషనర్ కనుసైగల్లో జరుగుతుందన్న ఆరోపణలు ఉన్నాయి. ఏది ఏమైనా బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన టీఎస్ బీపాస్ చట్టం అధికారులకు సిబ్బందికి అక్రమ కాసుల పంటను తెచ్చిపెడుతుంది.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588